వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 25 విశాఖపట్నం, 30 అక్టోబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నా హృదయం నిండా అద్వైత జ్ఞానమే





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అద్వైత జ్ఞానంతో నా హృదయం నిండిపోయిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి అన్నారు. తమది అద్వైత సంప్రదాయం కావడంతో ఆర్థిక వనరులు లేకపోయినా అద్భుతమైన సామాజిక, సాంస్కృతిక, విప్లవాత్మక కార్యక్రమాలు చేపడుతూ గ్రంథ రచనలు చేయగలిగామని అన్నారు. శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి జన్మదిన మహోత్సవం చినముషిడివాడలోని పీఠ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. విశాఖ శ్రీ శారదాపీఠం అనేక రాష్ట్రాల్లో శాఖోపశాఖలుగా విరాజిల్లుతోందంటే దానికి కారణం పీఠం అనుసరిస్తున్న అద్వైత సిద్ధాంతం, ఉపాసనా విధానాలేనని స్పష్టం చేశారు. సోషల్ మీడియా తరహా ప్రసార మాధ్యమాలు లేని సమయంలోనే ఎన్నో ధర్మపోరాటాలు చేపట్టామని వివరించారు. నవీన వైదికులు, అవైదికులకు తమ ధర్మపోరాటాల గురించి తెలియకపోవచ్చునని అన్నారు. మత మార్పిడులతో తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమవుతున్న రోజుల్లో గళం విప్పిన పీఠం విశాఖ శారదాపీఠమేనని స్పష్టం చేసారు. పీఠాన్ని ముందుకు నడిపించే శక్తి రాజశ్యామల అమ్మవారి ద్వారానే తనకు లభించిందని అన్నారు. విశాఖ శ్రీ శారదా పీఠాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరూ రాజశ్యామల అమ్మవారి భక్తులేనని స్పష్టం చేశారు. ప్రధాని పీవీ నుంచి ఎంతో మంది ముఖ్యమంత్రులు, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, బ్యూరోక్రాట్లను, సామాన్యులను ఆకర్షించగలిగే గొప్ప సంస్థానంగా విశాఖ శ్రీ శారదాపీఠం ఎదిగిందని తెలిపారు.

(మిగతా 2లో)

## కెకె లైన్‌లో త్వరితగతిన ముగించబడే రైలు సేవలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భద్రతా కారణాల దృష్ట్యా, కెకె లైన్‌లోని రైలు సేవలు ఈ క్రింది విధంగా నియంత్రించబడతాయి.

30.10.2022 నుండి 04.11.2022 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18514 విశాఖపట్నం-కిరండూల్ ఎక్స్‌ప్రెస్ దంతేవారలో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది మరియు 30.10.20 నుండి 2.020210 వరకు కిరండూల్ నుండి దంతేవార నుండి విశాఖపట్నంకు బదులుగా 18513గా తిరిగి వస్తుంది.

అదే విధంగా 31.10.2022 నుండి 05.11.2022 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 08551 విశాఖపట్నం - కిరండూల్ ప్యాసింజర్ ప్రత్యేక రైలు దంతేవారలో షార్ట్ టర్మినేట్ చేయబడి దంతేవార నుండి విశాఖపట్నంకు తిరిగి 08552గా తిరిగి కిరండూల్ నుండి 2.20.2011 నుండి 1.20.2020 వరకు బదులు 1.20.2022 వరకు ఉంటుంది.

ప్రజలు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు. జరిగిన అసౌకర్యానికి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** క్రీడాకారులను ప్రోత్సహించమడమే తమ లక్ష్యమని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో నాగులచవితి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల కు సంబంధించిన క్రీడాకారుల టీషర్ట్ లను ఎంవీఆర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను తమ సంస్థ ద్వారా ప్రోత్సహిస్తామని తెలిపారు. గ్రామంలో జరిగే కబడ్డీ పోటీలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మళ్ళ నరసింహ రావు,పేతకంశెట్టి లీలా భాస్కర్, కాకి ఈశ్వరావ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సామర్థ్యాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యా లయాన్ని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ శనివారం సందర్శించారు. ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏయూతో సంయుక్తంగా ఎస్‌టిపిఐ నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఒప్పందం చేసుకున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎస్‌టిపిఐ ప్రాజెక్ట్ ఆఫీస్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు ఎకరం స్థలంలో ఎస్‌టిపిఐ ఇంక్యుబేషన్ సెంటర్‌ను నిర్మించనుంది. విద్యార్థులకు నైపుణ్యాలను వృద్ధి చేసే విధంగా ఈ కేంద్రం నిలుస్తుంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం ఎస్‌టిపిఐ అరవింద్ కుమార్ మాట్లాడుతూ యువత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకునే శక్తిని కలిగి ఉండాలన్నారు. యువతలో సామర్థ్యాలను పెంపొందించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ఇంక్యుబేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిమాట్లాడుతూ వర్సిటీని పరిశ్రమలతో అనుసంధానం చేసే దిశగా పనిచేస్తున్నామన్నారు. వర్సిటీలో విభిన్న ప్రాంగణాలలో టెక్, ఫుడ్, ఫార్మ,మెరైన్ ఇంక్యుబేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్న విధానం వివరించారు. ఎస్‌టిపిఐతో భాగస్వామ్యం ఏయూ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తుందన్నారు. శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఏయూ నేడు సాధిస్తున్న ప్రగతిని వివరించారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లా డుతూ రెండు సంస్థలకు ఉపయుక్తంగా విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించే దిశగా

(మిగతా 2లో)

## కొత్త ఐటీ నిబంధనలతో సోషల్ మీడియా కంపెనీలపై బాధ్యత మరింత పెరుగుతుంది

నవరించిన ఐటీ నియమావళితో సోషల్ మీడియా కంపెనీలపై బాధ్యత మరింత పెరుగుతుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. సోషల్ మీడియా వేదికలపై చట్టవిరుద్ధమైన కంటెంట్, తప్పుడు సమాచారానికి చోటివ్వని రీతిలో ఆయా కంపెనీలు ఇకపై మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి వేదికల్లో పోస్టు చేసే కంటెంట్ పై ఫిర్యాదుల కోసం కేంద్రం త్వరలోనే అప్పిల్లేట్ ప్యానెల్ ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలకు నిన్న అంగీకారం తెలిపింది.

ముగ్గురు సభ్యుల ఈ అప్పిల్లేట్ ప్యానెల్ ఏర్పాటుపై కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందిస్తూ, ఫిర్యాదులపై సోషల్ మీడియా సంస్థలు స్పందించడం లేదంటూ లక్షల సంఖ్యలో సందేశాలు వస్తున్నాయని వివరించారు. సోషల్ మీడియా కంపెనీలు ఈ తరహా నిర్లక్ష్య ధోరణులు అవలంబించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన హెచ్చరించారు.

డిజిటల్ నాగరికుల (నెటిజన్లు) ప్రయోజనాలకు భరోసా ఇచ్చేలా సామాజిక మాధ్యమ సంస్థలు తమతో కలిసి రావాలని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమ సంస్థల ప్రధాన కార్యాలయాలు అమెరికా, యూరప్ దేశాల్లో ఉన్నా సరే, భారత్ లో కార్యకలాపాలు నిర్వహించేటప్పుడు ఇక్కడి రాజ్యాంగ హక్కులకు లోబడే పనిచేయాల్సి ఉంటుందని రాజీవ్ చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.

వర్గాల మధ్య వైషమ్యాలకు దారితీసే అభ్యంతరకర కంటెంట్, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా కంపెనీలు 72 గంటల్లోగా తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## అమరావతి చేరుకున్న పవన్



ఏపీలో విశాఖ ఘటనల తర్వాత మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో టీడీపీ-జనసేన పొత్తుపై చర్చ పెరుగుతోంది. అదే సమయంలో జనసేనతో పొత్తు వదులుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదు. అలాగని టీడీపీని కూడా తమ కూటమిలో చేర్చుకునేందుకు ఏపీ బీజేపీ నేతు ససేమిరా అంటున్నారు. ఈ నేపథ్యంలో రేపు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీ కానుంది. ఇందులో పాల్గొనేందుకు పవన్ కళ్యాణ్ అమరావతి చేరుకున్నారు.

శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయం చేరుకున్న పవన్ కళ్యాణ్.. అక్కడి నుంచి మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పార్టీకి చెందిన కీలక నేతలతో పవన్ కళ్యాణ్ భేటీ కాబోతున్నారు. రేపు పార్టీ పీఏసీ భేటీ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం పై నేతలతో పవన్ కళ్యాణ్ ముందస్తు చర్చలు జరపనున్నారు. విశాఖ ఘటన నేపథ్యంలో తలెత్తిన

(మిగతా 2లో)

## అర్హులందరూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఓటరుగా నమోదు చేసుకోండి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** 2022 నవంబర్ ఒకటవ తేదీ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై మూడేళ్ళు పూర్తి చేసినవారందరూ (2019 అక్టోబర్ 31నాటికి డిగ్రీ పూర్తి చేసినవారు) నవంబర్ 07 వ తేదీలోగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేదీ సమీపిస్తున్నందున త్వరగా నమోదు చేయించుకోవాలని కోరారు. అర్హులందరూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఫారం 18 పూరించి పాస్ పోర్ట్ సైజ్ ఫొటో అతికించి, డిగ్రీ పాసైన ధృవపత్రం జిరాక్స్ ప్రతి జతపరచి నివాస ఆధారంగా సంబంధిత మండల కార్యాలయంలో అందజేయాలని డిఆర్ఒ వివరించారు. అదే విధ%శి%గా ఫారం 18 లో శాసన సభ ఎన్నికల ఓటరు జాబితాలో ఉన్న దరఖాస్తుదారుని వివరాలు పొందుపరచాలని సూచించారు. ఓటరు నమోదు అధికారికి దరఖాస్తు అందజేసిన తరువాత తప్పనిసరిగా రశీదు పొందాలని డిఆర్ఒ సూచించారు. www.ceoandhra.nic.in అనే వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో

(మిగతా 2లో)

## ఆదర్శనగర్‌లో మైనర్ బాలికపై అత్యాచారం ?



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 10 వ వార్డు ఆదర్శ్ నగర్ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఐస్ క్రీమ్ కొనుకునేందుకు షాప్ కి వెళ్తున్న అయిదువ తరగతి చదువుతున్న బాలికను (10) ఇద్దరు వ్యక్తులు బైక్ పై ఎత్తుకెళ్లి విశాఖ వ్యాలీ స్కూల్ రోడ్డు వైపు ఉన్న పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడినట్టు సమాచారం.

మొఖంపై, ఒంటిపై గాయాలతో దిక్కు తోచక రోడ్డుపై ఉన్న ఆ బాలికను అటువైపుగా వెళ్తున్న ఓ మహిళ గుర్తించి తన ఇంటి అడ్రసు బాలికను అడిగి ఇంటికి తీసుకొని వచ్చి తల్లిదండ్రులకి అప్పగించారు. ఆరిలోవ పోలీసులకు సమాచారం అందడంతో ఆ బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం కేజీహెచ్ కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని . ఇటువంటి వారిపై పోలీసులు నిఘా ఉంచి కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.



ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు ను స్నేహ పూర్వకంగా కలిసి నా జనసేన నాయకులు

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారం కోసం సేతు కార్యక్రమం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్ ఐపిఎస్ వారి ఆదేశాలతో మారుమూల గిరిజన గ్రామాలను సందర్శించి ప్రజలు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను చూపించడం కోసం సేతు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది

దీనిలో భాగంగా చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ శ్రీ ప్రతాప్ కిషోర్ ఐపీఎస్ , చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో గల పోలీస్ అధికారులు సిబ్బంది మారుమూల గ్రామాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగినది, ప్రజలు విన్నవించుకున్నటువంటి అనేక సమస్యలను ఐటిడిఏ, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులకు వివరించి వాటికి పరిష్కార మార్గాలను చూపించడం జరిగినది.

దీనిలో భాగంగా పోలీస్ అధికారులు వారి సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు అనేకమంది వికలాంగులు సదరం సర్టిఫికెట్లు లేక వాటిని పొందే విధానం తెలియక అనేకసార్లు విశాఖపట్నం ఇతర ప్రాంతాలకు తిరిగినా సరైన అవగాహన లేక ప్రభుత్వం నుండి వచ్చే పింఛను పొందలేక పోతున్నారన్నారు. జిల్లా పోలీసులు సేతు కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజలకు సదరం సర్టిఫికెట్లను అందించ నిమిత్తం ప్రతాప్ కిషోర్ , సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ చింతపల్లి, సుమిత్ కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వికాస్ మరమ్మత్ గ్రామ వార్డు సచివాలయం శాఖ జాయింట్ కమిషనర్, సబ్ కలెక్టర్ మరియు ప్రభుత్వ వైద్యశాఖ ను సంప్రదించి సదరం సర్టిఫికెట్ల సమస్యను వివరించి వారి సహకారంతో నవంబర్ 4 మరియు 5 తేదీలలో జిల్లా పోలీసులు జి ఎస్ డబ్ల్యూ ఎస్ వారి ఆధ్వర్యంలో చింతపల్లి నందు సదరం వికలాంగ సర్టిఫికెట్ జారీ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యశాఖ కు చెందిన సుమారు 12 మంది డాక్టర్లు, రెవెన్యూ శాఖ మరియు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటారు. సదరం సర్టిఫికెట్ పొందడానికి వికలాంగులు ఈ కార్యక్రమానికి పాల్గొనే ముందు ముఖ్యంగా వారు వెంట తీసుకురావలసిన వివరములు:

ఆధార్ కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలి (ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబరు కచ్చితంగా లింక్ అయి ఉండవలెను).ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబరు లింకు అయివున్న ఫోన్లను కచ్చితంగా వారు వెంట తీసుకొని రావలెను. (ఓటిపి వస్తుంది )ఒకవేళ ఇప్పటివరకు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింక్ అవలేనియెడల తక్షణమే మీ దగ్గరలోని ఆధార్ సెంటర్ కు మీరు నేరుగా గాని, గ్రామ వార్డు సచివాలయం ద్వారా గాని లేదా గ్రామ మహిళా పోలీస్ ద్వారా సంప్రదించవలెను.చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ ప్రతాప్ కిషోర్ ఐపీఎస్ జిల్లాలో గల వికలాంగులు అందరూ ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వం తరపున వచ్చేటటువంటి పింఛను , ఇతర బెనిఫిట్ లను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమం పై ఎటువంటి సందేహాలు వున్నా చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్- 9440904239 మరియు ఎస్సై చింతపల్లి ఫోన్ నెంబర్ - 9440904238 సంప్రదించాలన్నారు.

పంచాంగం

ఆదివారం 30-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : షష్టి రా. 03.28
నక్షత్రం : మూల ఉ. 07.25
వర్జ్యం : సా. 04.21 ల 05.50




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## నాలుగు మార్గాల్లో ఈపీఎఫ్‌వో పెన్షన్‌దారులు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) పెన్షన్‌దారులు సమర్పించే జీవన్ ప్రమాణ్ పత్ర్ లేదా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు ఏడాది పాటు చెల్లుబాటవుతాయని.. ఏ నెల నాటికి ఏడాది పూర్తవుతుందో ఆ నెలలో పెన్షన్‌దారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ మనోజ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు మార్గాల్లో సర్టిఫికెట్లు సమర్పించవచ్చని.. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఇంటి వద్దే లైఫ్ సర్టిఫికెట్ సేవల సదుపాయాన్ని పొందొచ్చని తెలిపారు. అదే విధంగా తమకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా బ్యాంకులో కూడా లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, భీమవరం, ఏలూరులో గల భవిష్యనిధి కార్యాలయాల్లో కూడా సర్టిఫికెట్లు సమర్పించవచ్చని వివరించారు. జీవన్ ప్రమాణ్ పత్ర్ యాప్‌ను కూడా ఉపయోగించి తమ ఫోన్ ద్వారా కూడా సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చని తెలిపారు. ఈ యాప్‌ను ఉపయోగించే పద్ధతిని https://jeevan-pramaan.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని మనోజ్‌కుమార్ పేర్కొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### నా హృదయం నిండా అద్వైత జ్ఞానమే

**పీఠం భక్తులకిది పుణ్యదినం స్వాత్మానందేంద్ర**

శంకరాచార్యులవారిని, ఆ తర్వాత వచ్చిన మహాత్ములను మనం దర్శించకపోయినా ఆ స్థానాన్ని సుస్థిరం చేసిన మహనీయులు తమ గురువులేనని అన్నారు. గురుపూజా మహోత్సవాన్ని నిర్వహించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గురువులు స్వరూపానందేంద్ర స్వామివారు తనకు దైవంతో సమానమని స్పష్టం చేసారు. సమాజానికి ఆధ్యాత్మిక సౌరభాలను పంచడంలో స్వరూపానందేంద్ర స్వామి ముందుంటారని తెలిపారు.

### యువత సామర్థ్యాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నాం

పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌టిపిఐ డైరెక్టర్ సి.వి.డి రామ్ ప్రసాద్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సురేష్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### అమరావతి చేరుకున్న పవన్

పరిస్థితులు,వైసీపీ ప్రభుత్వ రాజకీయ దాడులు, టీడీపీతో పొత్తు కుదుర్చుకోవడం, బీజేపీతో పొత్తు వదులుకోవడం.. ఇలా పలు అంశాలపై రేపటి పీఏసీ భేటీలో చర్చించబోతున్నారు.

దీంతో ఆదివారం పీఏసీ భేటీకి ముందే నేతలతో దీనిపై అభిప్రాయాలు తెలుసుకోవాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చంద్రబాబుతో తన భేటీ తర్వాత వైసీపీ నేతల విమర్శలు పెరిగాయి. అదే సమయంలో బీజేపీ కూడా తన పొత్తు జనసేనతోనేనని పదే పదే చెబుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీని పవన్ రోడ్ మ్యాప్ అడుగుతారా లేక బీజేపీని వదిలి పూర్తిగా టీడీపీతోనే జనసేన పొత్తులోకి దిగుతారా అన్నది ఉత్కంఠ రేపుతోంది.మరోవైపు అధికార వైసీపీ కూడా పవన్ అడుగుల్ని నిశితంగా గమనిస్తోంది. వీటి అధారంగానే తదుపరి నిర్ణయాలు తీసుకునందుకు అధికార పార్టీ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పవన్ అమరావతి టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది.

### అర్హులందరూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఓటరుగా నమోదు చేసుకోండి

కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని డిఆర్‌ఒ తెలిపారు. జిల్లా ప్రధానాదికారులు అర్హత కలిగిన వారి కింది స్థాయి సిబ్బందితో ఓటర్ ఎన్రోల్మెంట్ చేయించాలని డీఆర్‌ఓ కోరారు. అదేవిధంగా అన్ని సచివాలయాలలో అర్హులైన సిబ్బంది కూడా ఓటరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటరు నమోదుతో మంచి వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోవచ్చని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## 18న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా స్థాయి యువజనోత్సవాలను నవంబరు 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. రామానందం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యాలు , జానపద గీతాలు, ఒన్ యాక్ట్ ప్లే (హిందీ/ఇంగ్లీష్), వక్తృత్వ పోటీలు (హిందీ/ ఇంగ్లీష్), సాంప్రదాయ గాత్రం (కర్ణాటక/ హిందూస్థానీ), సాంప్రదాయ నృత్యాలు - మణిపురి, ఒడిస్సీ, భరతనాట్యం, కూచిపూడి, కథక్., సాంప్రదాయ వాయిద్యాలు - పిల్లనగ్రోవి, వీణ, సితార, మృదంగం, తబలా, హార్మోనియం (లైట్), గిటార్., వక్తృత్వ పోటీలు (తెలుగు), మోడరన్ సాంగ్ (సోలో), మోడరన్ డాన్స్ (సోలో), మేజిక్, మిమిక్రి, మోనోయాక్షన్, వెంట్రిలోక్విజం, వయోలిన్, పెయింటింగ్, క్విజ్, శిల్పకళ, బృంద చర్చ (గ్రూప్ డిస్కషన్), ఫ్యాన్సీ డ్రెస్, కళాకారులు (చేతివృత్తి కళలు), సాహస కృత్యాలు (అడ్వంచర్ ఏక్టివిటీస్) సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ పోటీలలో 15-29 సంవత్సరాల మధ్య వయస్సున్న యువతీ యువకులు, సఖి గ్రూపులు పాల్గొనవచ్చని ఆయన చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొం టారని ఆయన అన్నారు. జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే అభ్యర్థులు, బృందాలు ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెట్విజ్, కంటోన్మెంట్, విజయనగరం వారి కార్యాలయానికి నేరుగా గాని లేదా setviz@yahoo.com మెయిల్ కు, వాట్సాప్ ఫోన్ నంబర్ 8247554334 కు గాని 13వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులు అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలలో అం దుబాటులో ఉన్నాయని, పోటీలను సంద ర్శించుటకు అందరూ ఆహ్వానితులేనని ఆయన చెప్పారు.జిల్లాలో అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పరిధి లో సచివాలయాలు, గ్రామాలు, కళాశాలలు, ఇతర విద్యా సంస్థలకు తెలియజేసి యువతీ యువకులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనేటట్లు చేయాలని కోరారు. యువజన ఉత్స వాలు నిర్వహించు తేది, వేదిక తెలియ జేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ . 8247554334 ను సంప్రదించవవచ్చని ఆయన పేర్కొన్నారు.

## దేశభక్తిని చాటిన విద్యార్థిని విద్యార్థులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ భారత్ వికాస్ పరిషత్ నారీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్ వేదికగా దేశభక్తి గీతాల బృందగాన పోటీలు జరిగాయి కార్యక్రమాన్ని ఏయు విశ్రాంత ఆచార్యులు పి ఎస్ అవధాని ప్రారంభించారు నగరానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలు బృందంగా అలపించి వారి దేశభక్తిని చాటుకున్నారు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏయూ ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ప్రసంగాన్ని అందించి విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ కార్యవర్గ సభ్యులు మరియు భారత్ వికాస్ పరిషత్ మహిళా శాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అలజంగి పర్యటన

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 24వ వార్డు సారికి వీధి, పెద చిన్న కుమ్మరి వీధి, తలాబత్తుల వీధి, కంకట వీధి కాలనీలలో గడప గడపనా తిరిగి ప్రజలు పొందిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకుని వారికి గల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్:ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం పురపాలక సంఘం, టౌన్ ప్రాంతం 5 14వ సచివాలయం పరిధిలో ఈరోజు మధ్యాహ్నం 115వ రోజున ఘనంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## శాలివాహన కులస్థులకు జీవనోపాధి కల్పించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సాలివాహన కులస్థులకు జీవనోపాధి కల్పించాలని ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ కోరారు. పర్యటనలో భాగముగా శాలివాహన కుమ్మరి కులస్థుల వారి యొక్క జీవనోపాధికి అవసరమైన ప్రభుత్వ సహాయం అందించమని వినతి పత్రం సమర్పించడం .శాలివాహన కులస్థుల జీవనాధారంగా చేస్తున్నటువంటి వృత్తికి ప్రస్తుతము అనుసరిస్తున్నటువంటి పద్ధతులలో మనుగడ కష్టతరంగా ఉండటం వలన నేటి అవసరాలకు అనుగణంగా అవసరమైన ఎలక్ట్రిక్ పవర్ తో నడిచే యంత్రములను సమకూర్చి వారి జీవనోపాధికి ఆర్థికాభవృద్ధికి ప్రభుత్వం నుండి సహాయమందించమని కోరుతూ రాష్ట్ర సంఘం తరుపున ఛైర్మెన్ కి విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. విజ్ఞప్తి పై స్పందిస్తూ భారత దేశములో ఏ రాష్ట్రములో లేని విధముగా సుమారుగా 56 కుల వృత్తులు వారికి వివిధ ప్రత్యేక ప్రభుత్వ పథకాల ఆర్థిక సహకారం అందిస్తూ వారి జీవనోపాధికి సామాజికాభివృద్ధికి తోడ్పాటు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి , ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారి అభివృద్ధి జరుగుతుందని కనుక మీ యొక్క సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకునివెళ్లి తగు న్యాయం వీలైనంత త్వరలో చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా ఇటువంటి వృత్తిని ఎంచుకొన్న వారు వారి యొక్క వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి వృత్తి తీరును నేర్చుకొనే వారు ఉంటే వారికి కూడా ప్రత్యేకముగా అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాలివాహన కుల సంఘం పెద్దలు ఉరిటి యాదవ్ , కొత్తూరు శంకర్ రావు ,శ్రీకాకుళం ఈశ్వరరావు, కింతుల శ్రీనివాసరావు, సాలిసెట్టి రాము, అమలాపురం జగదీష్ కుండలేస్వర నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..


**మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)**

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు, (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

# విశాఖ సమాచారమ్

ఆదివారం 30-10-2022


## ఘటన

భగవంతుని అపారమైన కరుణ
అర్థం చేసుకోవడం ఎవరి తరం కాదు
యధార్థ సంఘటన
కొన్నేళ్ళ క్రితం మన దేశంలో (ఉత్తరభారతం)

ఒక అయుర్వేదవైద్యుడు వుండేవారు. పేద డాక్టరు . భగవద్గీత లో శ్రీకృష్ణుడు మనిషిని ఎలా జీవించమని చెప్పాడో కచ్చితంగా అలానే జీవిస్తూవుండేవాడు. ఒకరోజుకు తన భార్య , కూతురు , తనకు ఎంత డబ్బు అవసరం అవుతుందో అంతే సంపాదించేవాడు. %ళి% నన్ను నమ్మి , అహంకారం వదలి , నాకు శరణాగతి చేసుకొన్న వారి బాగోగులు నేనే చూసుకొంటాను - అనన్యాశ్చింతయోమా ...యోగక్షేమం వహామ్యహం - 9 వ అధ్యాయం , 22 వ శ్లోకం%రి రి% ఉదాహరణకు రోజుకు 80 రూ. కావాలి. ఎనిమిదిమంది పేషెంట్లు వచ్చారు , 80 రూ. వచ్చింది. అంతే . తొమ్మిదవ పేషెంటు దగ్గర డబ్బు తీసుకోడు. ఉచితం.

ఎప్పుడూ దైవ చింతనలో వుండేవాడు.ప్రతి ఉదయం ఆయన భార్య ఆయనకు ఒక కాగితం మీద ఇంటికి ఏమి కావాల్నో వ్రాసి ఇస్తుంది. దాన్ని తీసుకొని ఆస్పత్రికి వెళతాడు. ఆ వస్తువులకు ఎంత డబ్బు ఖర్చు అవుతుందో అంత డబ్బు (ఫీజు రూపంలో) రాగానే ఇక ఫీజు తీసుకోడు. రేపు ఎలా ? అనే ఆలోచన లేదు.

ఈరోజు ఇచ్చిన పరమాత్మ రేపు పిసినారి అవుతాడా ? వాసుదేవమితి సర్వం .

ఒక రోజు ఆసుపత్రి (చిన్న గది) ముందు ఒక కారు వచ్చి ఆగింది. అందులోంచి ఒక వ్యక్తి , డాక్టరు దగ్గరికొచ్చి ' నన్ను గుర్తుపట్టారా ? '' అని అడిగాడు. '' క్షమించాలి , లేదు , '' అన్నాడు డాక్టరు. అపుడు ఆయన ఇలా చెప్పాడు : '' 15 ఏళ్ళ క్రితం ఒక రాత్రి ఈ వూరిగుండా వెళుతున్న నేను , ఇక్కడ కారు ఆగిపోతే కాసేపు ఆగాను. నా డ్రైవర్ కారు రిపేరు చేస్తున్నాడు. అపుడు మీరు వచ్చి ' లోపలికి రండి ' అన్నారు. గదిలోకొచ్చి కూర్చొన్న నన్ను చూసి ' మీరు ఏదో దిగులు పడుతున్నారు , ఆరోగ్యం సరిగాలేదా ? ' అన్నారు.

అపుడు మీ టేబిల్ దగ్గర సుమారుగా ఆరేళ్ళు వుండే ఒక చిన్న పాప మిమ్మల్ని ' నాన్నా , ఇక ఇంటికి వెళదాం , రండి ' అని పిలిచింది. ' కాసేపు ఆగమ్మా , కారు వెళ్ళాక మనం ఇంటికివెళదాం ,' అన్నారు.

ఆ చక్కటి పాపను చూస్తూ ఇలా అన్నాను ' , నేను ఇంగ్లాండులో వుంటాను. మాకు సంతానం లేదు. మా ఇంట్లో ఆడపాప వుండాలని మాకు ఎంతో కోరిక , కానీ తీరలేదు. ఇపుడు ఈ పాపను చూస్తే , నా బాధ గుర్తుకొచ్చింది ," అన్నాను.

మీరు రెండు పొట్లాల ఔషధం తయారుచేసి ' మీరు , మీ భార్య దీన్ని 60 రోజుల పాటు ఒక్కో గుళిక చొప్పున తీసుకోండి 'అన్నారు. నేను వీటికి డబ్బు ఎంత చెల్లించాలి ? అని అడుగుతుంటే అపుడు మరో పేషెంటు వచ్చి తన జబ్బు చెప్పి మీదగ్గర మందు తీసుకొని వెళ్ళిపోతూ , నాదగ్గరకొచ్చి ' ఈరోజు కుటుంబం గడవడానికి ఎంత అవసరమో , ఆ డబ్బు అందాక వారు ఇక డబ్బు తీసుకోరు ' అని అంటూ వెళ్ళిపోయాడు.

కారు రిపేరు అయ్యింది. నేను మీకు ధన్యవాదాలు చెప్పి వెళ్ళిపోయాను. దిల్లీ వెళ్ళి అక్కడినుండి ఇంగ్లాండు వెళ్ళాం. ఇంగ్లాండు డాక్టర్లు మాకు సంతానం ఇక కలగదు అని చెప్పిన తరువాత కూడా , మీరంటే నాకు కలిగిన అపారమైన గౌరవం ,వృత్తిపట్ల మీ అంకిత భావం , మీ వ్యక్తిత్వం చూసాక నమ్మకం కలిగి నేను , రాధిక ఔషధం తీసుకొన్నాం. ఇపుడు మాకు ఇద్దరు ఆడపిల్లలు. పుత్తడిబొమ్మల్లావుంటారు. మీరు మాకు దేవుడితో సమానం.

అప్పటినుండీ మీ ఋణం ఎలా తీర్చుకోవాలా అని ఇద్దరం ఆలోచిస్తున్నాం. నాకు ఇక్కడ భారత్ లో ఒక అక్కగారు వున్నారు . దురదృష్టం కొద్దీ ఆమె భర్త రోడ్డుప్రమాదం లో మరణించారు. వాళ్ళకో కూతురు. ఆమె పెళ్ళి బాధ్యత నేనే తీసుకొన్నాను. అపుడు నాకు 15 ఏళ్ళక్రితం ఈగదిలో నేను చూసిన మీ అమ్మాయి గుర్తుకొచ్చింది. ఆమె కూడా ఇపుడు పెళ్ళి వయసుకు వచ్చివుంటుంది. ఆమె పెళ్ళికి అయ్యే ఖర్చు మొత్తం మేమే భరిస్తాం. మాకు ఆ అవకాశం ఇవ్వండి. ఈనెల 24 న మా అక్క కూతురి పెళ్ళి .

మీ అమ్మాయి పెళ్ళికి ఎంత ఖర్చు అవుతుందో నాకు తెలిసిన పద్ధతిలో లెక్కవేసి ఈడబ్బు తెచ్చాను.మీరు డబ్బు కోసం ఎవరిదగ్గరా అప్పు చేయకండి. నేనున్నాను.ఇది మీరు తీసుకోవాలి '' అంటూ ఒక కవరులో పెద్ద మొత్తం డబ్బును టేబిల్ మీద పెట్టాడు. అపుడు డాక్టరు తన జేబులోంచి ఈ రోజు కుటుంబానికి ఏమి కావాలో తన భార్య ఆరోజు ఉదయం వ్రాసి ఇచ్చిన అవసరాల లిస్టు ను అతనికి చూపించాడు. అందులో చివరన ఇలా వ్రాసివుంది : ' ఈనెల 22 న మన అమ్మాయి పెళ్ళి. మన దగ్గర వంద రూపాయలు కూడా లేవు. ఆలోచించండి.'

## స్వామీజీ జన్మదినం సందర్భంగా గాజువాకలో అన్నదానం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ శారద పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి జన్మదినం సందర్భంగా వాంబేకాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. గాజువాక: 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీలక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్ 76 వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృతంలో శనివారం విశాఖ శారద పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి పుట్టిన రోజు సందర్భంగా వాంబేకాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోభారీ అన్నసమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా 76వ వార్డి ఇంచార్జ్ విచ్చేసి వారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు.ముఖ్య అతిథి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. స్వామి స్వరూప నాదెంద్ర సరస్వతిస్వామి పుట్టినరోజు సందర్భంగా వారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని వారికి ఈ సందర్భంగాజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది, ఈ కార్యక్రమంలో పెంటకోట.పైడిరాజు , ఎస్.సత్యనారాయణ, జిల్లేడు మోడీ తిరుమల రావు, అండి బోయిన సన్నీ, అయ్యప్ప, పరంకుశం నరసింహా మూర్తి,స్వాతి, తిప్పల స్వాతి,పద్మ, సావిత్రి, లక్ష్మి, సరోజినీ,నాగమణి, కవిత, స్వాతి, సొంతశ్,వరలక్ష్మి ,సాజన్ సింగ్,దశరథ్ సింగ్, అనార్కాళీ, మంగ, ఆనంద్ సింగ్ శ్రీరామ వెంకటేశ్వర కోలాటం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అరకు జిల్లాలో బిజెపి ఎస్సీ మోర్చా బస్తీ సంపర్క కరపత్రాలు విడుదల



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జాతీయ బీజేపీ ఆదేశాలు మేరకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు, గుడిసె దేవానంద్ నాయకత్వం లో. రాష్ట్రంలో బీజేపీ పార్టీ ని అన్నివర్గాల కు చేరువ చేయడానికి బీజేపీ ఎస్సి మోర్చా బస్తీ సంపర్క (వీధి సమావేశాలు) కార్యక్రమం అరకు జిల్లా వ్యాప్తంగా వీధి సమావేశాల ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు,శనివారం పాడేరు కేంద్ర బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఎస్సి మోర్చా సంపర్క అభియాన్ కరపత్రాలు బీజేపీ కోనసీమ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో జరిగిన అరకు జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో బీజేపీ ఎస్సి మోర్చా కరపత్రాలు విడుదల సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సెప్టెంబర్ 17 నుండి దేశంలో నవంబర్ 26 డా బి అర్ అంబెడ్కర్ భారత రాజ్యాంగం అమలు తేదీ వరకు. 5000 వీధి సమావేశాలు రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ ఆధ్వర్యంలో ఎస్సి మోర్చా సంపర్క అభియాన్ రథయాత్ర అన్ని జిల్లాల్లో సాగుతోంది అని అన్నీ ఎస్సి వాడల్లో బస్తీ సమావేశం నిర్వహించి ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహిస్తామని రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు లకే భాస్కర్, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు గోపాల్ పాత్రుడు, జిల్లా ఎస్సి మోర్చా ఉపాధ్యక్షుడు చెప్పుల మనోజ్ కుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకర చిన్నయ్య, ట్రేడర్స్ సెల్ కన్వీనర్ వానపల్లి అబ్బులు,తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ టబ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్కిల్ హబ్ సెంటర్‌ను అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వ సత్యవతి , అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువతకు అవకాశాల కోసం మన రాష్ట్రంలో ఇటువంటి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతున్నాయని ముఖ్యంగా మన అనకాపల్లి జిల్లాగా ప్రకటించిన తర్వాత జిల్లాలో చాలా సంస్థలు నూతనంగా ప్రారంభించడం ఇది శుభ పరిమాణం అని ఈ అవకాశాన్ని యువత ముఖ్యంగా ఉపయోగించుకుని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ స్కిల్ సెంటర్ లో సుమారు 180 మంది యువత శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అందులో 30 మంది ఎన్నుకోవడం జరిగిందని ఈ శిక్షణ కేంద్రంలో ప్రొడక్షన్ కెమిస్ట్రీ రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా 30 మంది యువత శ్రద్ధగా శిక్షణ తీసుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి గారు, స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ చాముండేశ్వరరావు గారు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రాజుగారు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్లు మరియు ఎంపీపీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో నాగుల చవితి సందడి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** నాగుల చవితి పండగ మహోత్సవ సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది వాడ వాడలా నాగేంద్రుని పూజించుకునేం దుకు భక్తులు తరలి వెళ్లి పొట్టలో పాలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) కుటుంబ సమేతంగా నాగుల చవితి పండగ ఘనంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ నాగుల చవితి శు భాకాంక్షలు తెలియజేశారు, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలియపరిచారు.



## పులిని పట్టుకోవడంలో అటవి శాఖ అధికారుల వైఫల్యం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అటవీశాఖ అధికారుల నిఘా వైఫల్యం వలన బెంగాల్ టైగర్‌కు పశువులు గురించి బాధపడు తున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు అన్నారు. మూడు నెలలుగా ఆవులు,దూడలు, మేకలు బెంగాల్ టైగర్ కు బలవుతూనే వున్నాయని, వీరు సరియైన చర్యలు తీసుకొనక పోవటం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ప్రెస్ నోట్ లో తెలిపారు. గత మూడు నెలలుగా యిదిగో పులి అదిగో తోక అనడమే గాని పులిని పట్టుకోలేక పోవటంలో అధికారుల వైఫల్యం స్పష్టమవు తుందన్నారు. ఎక్కడైనా ఆవును గాని మేకను గాని పులి చంపితే ఆ గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వచ్చి పులి పాదముద్రలు ధృవీకరించడానికే, అధికారులు పరిమిత మయ్యారన్నారు. యిప్పుడు అనకాపల్లి మండలం దిబ్బపాలెంలో చిరుత పులి సంచరిస్తుందని దూడను చంపేసిందని వార్తలు రావడంతో జనారణ్యంలోకి వచ్చినట్లేనని, దీనితో మనుష్యుల ప్రాణాలికి కూడా అపాయం జరిగే ప్రమాదం ఉందని రమణ అప్పారావు ఆందోళన వ్యక్త పరిచారు. అధికారులకు సరియైన అవగాహన లేకపోతే, పులులు పట్టడంలో సుక్షిత, నైపుణ్యం గల అధికారులను, తక్షణమే యితర రాష్ట్రాల నుంచి రప్పించి పులుల ను పట్టించి ప్రజలు, జంతువుల ప్రాణాలు కాపాడాలని రమణ అప్పారావు కోరారు.

## పరవాడలో ఘనంగా నాగుల చవితి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** నాగుల చవితి పండుగను పరవాడలో శుక్రవారం, శనివారం ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో పెద్దలు, మహిళలు, పిల్లలు నాగదేవతకి పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పుట్ట వద్ద కొంతమంది వంటావార్పు చేపట్టి, వనభోజనాలు చేశారు.

## శ్రీ శ్రీ పిల్లల అమ్మవారి జాతర మహోత్సవానికి సన్నాహాలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** అగనంపూడి పాతూరు కొండపై వెలసినటువంటి శ్రీ శ్రీ శ్రీ పిల్లేల అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా జీవీఎంసీ 79 వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసు రావు ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మరియు భక్తులు కొండపై వెళ్ళుట కొరకు రహదారి మార్గాన్ని జీవీఎంసీ జెసిబి తో పరిశుభ్రత చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రావు శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు నడక మార్గాన్ని శుభ్రపరచినట్లు తెలియపరిచారు.అమ్మవారిని ప్రతి ఒక్కరు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని చెప్పారు. మోహన్ దర్శించుకునే భక్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు తో పాటు స్థానిక సచివాలయ సిబ్బంది ఆలే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిబ్రూగర్-కన్యాకుమారి మధ్య ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, రైల్వే డిబ్రూఘర్-కన్యాకుమారి మధ్య మూడు ట్రిప్పుల కోసం ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది.

రైలు నెం. 05906 దిబ్రూగఢ్-కన్యాకుమారి స్పెషల్ 01, 08 మరియు 15 నవంబర్-2022 (మంగళవారం) తేదీలలో 19.25 గంటలకు బయలుదేరుతుంది, ఇది విశాఖపట్నం గురువారం 15.30 గంటలకు బయలుదేరి 15.50 గంటలకు కన్యాకుమారి 02.50 గంటలకు చేరుకుంటుంది. శుక్రవారం.

రైలు నెం. 05905 కన్యాకుమారి - దిబ్రూగఢ్ ప్రత్యేక రైలు 06, 13 మరియు 20 నవంబర్-2022 (ఆదివారాలు) 17.20 గంటలకు కన్యాకుమారిలో బయలుదేరుతుంది, ఇది విశాఖపట్నం 23.45 గంటలకు చేరుకుంటుంది మరియు 00.05 గంటలకు బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 00.05 గంటలకు దిబ్బర్ చేరుకుంటుంది. బుధవారం 20.50గం.

స్టాప్‌లు: ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం మరియు దువ్వాడలో ఈ జంట రైళ్లు ఆగుతాయి.

కూర్పు: 2వ ఏసీ-1, 3వ ఏసీ-4, స్లీపర్ క్లాస్-11, జనరల్ సెకండ్ క్లాస్-3, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్/ దివ్యాంగజన్ కోచ్‌లు-1, ఏసీ ప్యాంట్రీ కార్-1 మరియు జనరేటర్ కార్-1.

సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## అక్టోబర్ 31న మినీ జాబ్ మేళా

### 125 ఖాళీలు భర్తీకి మూడు సంస్థలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 31వ తేదీన కొయ్యూరు మండలం శరభన్న పాలెం లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మినీ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మినీ జాబ్ మేళాలో మోహన్ స్పింటేక్స్, సెంట్రల్ ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ హోమ్ నర్సింగ్ సర్వీసెస్ అనే మూడు సంస్థలు పాల్గొంటాయని వాటి ద్వారా 125 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందని వివరించారు.

ఈ జాబ్ మేళాకు ఆసక్తి గల 5 నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఎ ఎన్ ఎమ్ , ఎం పి హెచ్ డబ్ల్యు, జి ఎన్ ఎమ్ , బి.ఎస్.సి నర్సింగ్ శిక్షణ పొందిన 18 నుండి 35 సంవత్సరాల వయసు గల యువతీ యువకులు www.apssdc.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, లేదా ఆ రోజు నేరుగా హాజరు కావచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు విజయవాడ, విశాఖపట్నం లలో పని చేయాల్సి ఉంటుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.7,500 నుండి రూ. 15,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు.

జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యార్హతల జిరాక్ష్ ప్రతులు, ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని, ఇతర వివరాలకు 94917 86463, 63026 36174 నంబర్లలో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

# మున్సిపల్ వర్కర్లు మరియు ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పార్వతిపురం పట్టణ మహాసభ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర సిహెచ్ సింహాచలం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ సిఐటియు ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ.మున్సిపల్ పారిశుధ్యం కార్మికులకు ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ నిలబెట్టుకోవాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు 26000 కనీస వేతనం ఇవ్వలి గన్ బూట్లు సబ్బులు నూనె ప్రతి నెల నెల జీతాలు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ పిల్లలకు వారసత్వం లాంటి సమస్యలు పరిష్కారం చేసి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి. కానీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలు వల్ల కార్మిక చట్టాలు కార్మికుల హక్కులు కాలరాయ పడుతున్నాయని అందుకనే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర కోడులుగా తీసుకువచ్చి పని భారము పెంచుతున్నారని హక్కులు లేకుండా చేస్తున్నారని అందుకని కార్మికుల హక్కులు రక్షణ కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని చెప్పారు. అలాగే 13 నవంబర్ న పాలకొండలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు 3వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయనిమన పార్వతీపురం నుండి కార్మికులందరూ బయలుదేరాలని చెప్పారు. అనంతరం పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గొర్లి వెంకటరమణ. అధ్యక్షులుగా సిహెచ్ సింహాచలం కార్యదర్శిగా n. మల్లేశు కోశాధికారిగా ఎన్ శంకర్రావు .సహాయ కార్యదర్శిగా పి వరదరాజు. ఉపాధ్యక్షులుగా ఎం శివ. కమిటీ సభ్యులుగా m. శ్రీను .సత్యరాజు. ఎం శ్రీను. జి గుంపు స్వామి. చి గంగులు. ఎన్ నిర్మల p. సంతోష్లను ఎన్నుకున్నారు.

# గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గర్భిణీలకు, బాలింతలకు,పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయాలని శిశు సంవర్ధక శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వరహాలు ఆదేశించారు. శనివారం మండలంలోని పెద బొండపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడి సూపర్వైజర్ పి. బంగారమ్మ ఆధ్వర్యంలో పరిశీలించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, అంగన్వాడి సెంటర్ యొక్క రికార్డులను పరిశీలించారు. సెంటర్లలో ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని గుడ్లు, పాలు, మెనూ, భోజనం సక్రమంగా అ అందిస్తున్నది లేనిది గర్భిణీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు విధిగా సెంటర్లలో తెరవాలని సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అంగన్వాడి సెంటర్ లో అంద జేయాలన్నారు. కార్యకర్తలు విధి నిర్వహణలో ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ఎప్పటి కప్పుడు రికార్డులు మైంటైన్ చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలను ఇంటింటికి వెళ్లి తీసుకురావాలని తెలియజేశారు. సెంటర్లో వర్క్ కావలసిన పరికరాలను కొన్ని విధంగా ఆడుకునే విధంగా అభ్యాసం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి చేతులు పరిశుభ్రంగా కడుక్కునే విధంగా అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో చేసే కార్యక్రమాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫోటోలు వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నేలవేణి, సత్యవతి, గౌరమ్మ, శ్రీదేవి, హేమ అంగన్వాడి హెల్పర్లు , గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమలలో సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని,ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్నీ పున:ప్రతిష్ఠ చేయాలని కోరుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో, జైభారత్ కార్యకర్తల బృందాలు అన్నమయ్య జయంతి నుంచి వినాయక చతుర్థి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 11,50000 సంతకాలతో కూడిన అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల ఆంజనేయులు అధ్వర్యంలో ఈ రోజు ఉదయం విజయవాడ లోని శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకు చేరుకుంది. జైభారత్ సభ్యులు, అన్నమయ్య గృహ సాధన సమితి సభ్యులు, స్థానిక భక్తులు శ్రీ విజయ శంకర స్వామినీ పుష్పాంజలితో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని శ్రీ విజయ శంకర స్వామి దర్శించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ గోల, జాతీయ ఉపాధ్యక్షులు జీ వీ రమణ, జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి గొనుగుంట్ల ఆంజనేయులు, అన్నమయ్య గృహ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొన బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్, గీత, జైభారత్ రాష్ట్ర నాయకులు రాఘవ దాస్, సాగర్, నిర్మల, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# 31న జాతీయ సమైక్యతా దినోత్సవ రన్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ సమైక్యతా దినోత్సవ రన్ (రాష్ట్రీయ ఎక్తా దివాస్) ను 31వ తేదీన జరిగే నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వేంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవ రన్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన అన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. జూనియర్ కళాశాల మైదానం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటిడిఏ పెట్రోల్ బంక్, ఆర్.టి.సి కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయ భవనాల సముదాయం (ఆర్.సి.ఎం) వరకు సాగుతుందని వివరించారు. ఆర్.సి.ఎం వద్ద ముఖ్య అతిథులు ప్రసంగాలతో రన్ ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


SITUATION VACANT

Medical representative for 41 yrs old reputed organizagtion at Vizianagaram. Call :8685663763

DRY FRUITS

Sri Lalithambika "Nutri Home DRY FRUITS. Badam Rs.680/- Cashew Rs. 680/- Call :7680039666

REQUIRED

COOK (Male / Female) for hostel at Vizianagaram. Call :9177734568

FOR SALE (HOUSE)

145Sqrd Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

FOR SALE (SITE)

150Sqft 24x60 North facing site at Padmavathi nagar, near Sachivalayam, Vizianagaram Call :8500528021

FOR SALE (HOUSE)

22x48 North facing Individual house available at Babametta, Vizianagaram. Call :8500528021

Flat For sale:

BS Layout, Seethammadhara, Near Port stadium East gate."Only 3 floors. Each floor 2 flats only. Over twenty years old. UDS.50.37 sq yds."Lift facility with two scooters parking. Rs. 55 lakhs contact: Sastry 9848197197

Flat For sale

Babametta 2000 sft south faceing 1 fllor trible bed room aviable if u want pls call me my contact no 8500528021

Flat For sale

Phool bag area 40×60. 267 sqd West facing .only 16500 any interest **call me now 8500528021**

Flat For sale

Prakruti Realesate YSR nagar.vuda bit South facing 36×45-180sqd just 9500

Flat For sale

VUDA PLOT SALE AT PM PALEM VIZAG"Location : Siddartha Nagar layout"Pm palem to Baba college Road."Pm.palem Last Busstand near."North Facing"160 Sqyds "Sqyd @50000/ slite rate Negotiable.."Ready for construction " Contact"MN Real Estate"9441114657

Flat For sale

1360 sq feet . Sai ratana highest.3bhk celling.. cobordes.. 1st floor.101.. Beside MH school.vizianagram.

Flat For sale

85 cents"Per cent 3 lakhs"East facing "Sangivalasa,tagar apuvallasa" Contact No: 8500528021

Flat For sale

Site for sale at roluguntla 30 acres with cachew trees (7 lakhs income this year) and coconut trees with farm house "Rs.35lakhs per acre

Flat For sale

Babametta individual house 130 sqrd west faceing if u want pls call me my contact no 8500528021

Flat For sale

Padmavathi nagar 200 sqrd east faceing if u want pls call me my contact no 8500528021


# పార్వతీపురంలో ఘనంగా నాగుల చవితి పూజలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీపీఎం పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలో గల పుట్టవద్దు వెళ్లి నాగేంద్రస్వామికి విష పాములు నుండి మమ్మల్ని కాపాడాలని కోరుతూ పుట్ట వద్ద నాగేందర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది వినతిపత్రం ఇచ్చిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు అక్కేన ఉపేంద్ర ఆంధ్రప్రదేశ్ అరకు పార్లమెంటు కొమరాడ మండల రైతు సంఘం అధ్య క్షులు బత్తిలి శ్రీనివాస రావు పత్రికా విలే కర్లతో మాట్లాడుతూ శనివారం నాగుల చవితి సందర్భంగా ఎం తో భక్తిశ్రద్ధలతో వివిధ వర్గాల ప్రజలందరూ చిన్నా పెద్దాఅన తేడా లేకుండా ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం మాదిరిగానే శనివారం నాగులచవితి పర్వ దినాన ప్రతి కుటుంబంలో నాగుల చవితి జరుపుకుంటున్న అందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ముఖ్యంగా ఉదయం నుండి సాయంత్రం వరకు పొట్ట నింపుకోవడానికి ఎన్నో పనులు కోసం వివిధ వర్గాల ప్రజలు వివిధ పనుల కోసం బయట తిరిగే పరిస్థితి ఉందనిఇలాంటి సందర్భంలో వీష పాముల నుండి ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలని ఆ నాగేంద్రస్వామికి వినతిపత్రం రూపంలో కోరుకుంటూ ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకి తాము పండించిన పంటలను అందించే విధంగా ప్రతి రోజురైతు సోదరులు తమ పొలంలో రాత్రీ పగలు చీకట్లో తిరిగే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ముఖ్యంగా రైతులందరూ క్షేమంగా ఉండాలని అలాగే వీరితోపాటు వ్యవసాయ కార్మికులకు గొర్రెల కాపరులక అలాగే మిగతా ప్రజానీకానికందరికీ వీష పాపముల భారీ నుండి కాపాడుతూ సుఖంగాసురక్షితంగా క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా కోరుతున్నాను ఎందుకంటే ప్రతిరోజూ ఏదో ఒక పనికోసం పొలాల వైపు రాత్రి పగలు అనకుండా పంట పొలాలవైపు తిరిగే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ఏదైనా జరగరాని పరిస్థితిల్లో ఏమైనా రైతులకు జరిగిన మొత్తం కుటుంబమంతా రోడ్డు మీద పడే పరిస్థితి ఉందని కావున ఇలాంటి సందర్భంలో రైతులందరికీ ఎలాంటి విష పాములు నుండి ప్రమాదం జరక్కుండా అందరుసుఖంగా సంతోషంగా ఎటువంటి ఇబ్బంది ప్రమాదాలు లేకుండా నిండు నూరేళ్లు జీవించాలని ఈ నాగుల చవితి సందర్భంగా ప్రతి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# ఎఫ్ఏటిఎఫ్ నుండి పాక్‌ను తొలగించడం వల్ల దాడులు పెరిగే అవకాశం

**ముంబై:** ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటిఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్ ఉన్నపుడు జమ్మూ-కశ్మీరు లో ఉగ్రవాద దాడులు తగ్గాయని భారత దేశం పేర్కొంది. ఇప్పుడు ఆ జాబితా నుంచి పాక్‌ను తొలగించడం వల్ల దాడులు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి కౌంటర్ టెర్రరిజం కమిటీ ఈ అంశాన్ని పరిశీలించాలని కోరింది. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, మనీలాండరింగ్‌కు పాల్పడటం వంటివాటిని నిరోధించేందుకు పాకిస్థాన్‌ను 2018లో ఎఫ్ఏటిఎఫ్ గ్రే లిస్టులో పెట్టారు. అయితే పాకిస్థాన్ తన యాంటీ మనీలాండరింగ్ సెటప్‌ను బలోపేతం చేసిందని, ఉగ్రవాదానికి నిధులను సమకూర్చడాన్ని నిరోధించేందుకు కృషి చేసిందని చెప్తూ ఆ దేశాన్ని ఈ జాబితా నుంచి ఇటీవల తొలగించారు. ఈ జాబితాలో ఉండటం వల్ల అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యూరోపియన్ యూనియన్‌ల నుంచి ఆర్థిక సాయం పొందడం పాక్‌కు కష్టంగా ఉండేది. ఈ జాబితా నుంచి ఆ దేశాన్ని తొలగించడం వల్ల ఈ సంస్థల నుంచి ఆర్థిక సాయం పొందడానికి మార్గం సుగమం అవుతుంది.ముంబైలో జరుగుతున్న ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి కౌంటర్ టెర్రరిజం కమిటీ సమావేశాల్లో మన దేశానికి చెందిన సీనియర్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి సఫీ రిజ్వీ శుక్రవారం మాట్లాడుతూ, "ఇబ్బంది పెట్టే దేశాన్ని (పాకిస్థాన్‌ను) ఎఫ్ఏటిఎఫ్ గ్రే లిస్టులో పెట్టడం వల్ల, 2001లో జైషే మహమ్మద్‌ను, 2005లో లష్కరే తొయిబాను ఉగ్రవాద సంస్థలుగా, భారత దేశంపై దృష్టి పెట్టిన తొమ్మిది మంది ఉగ్రవాదులను ఉగ్రవాదులుగా ఐక్య రాజ్య సమితి ప్రకటించడం వల్ల కశ్మీరులో భారీ భద్రత నడుమ ఉండే ప్రదేశాలు, సంస్థలపై దాడులు తగ్గడం, సరిహద్దుల వెంబడి (పాకిస్థాన్ వైపు) ఉగ్రవాద స్థావరాలు తగ్గడం, 2018 నుంచి 2021 మొదటి అర్ధ భాగం వరకు బాహాటంగా ఉగ్రవాద కార్యకలాపాలు, బహిరంగంగా ఉగ్రవాదం కోసం నిధుల సేకరణలను తగ్గడం జరిగింది" అని తెలిపారు.పాకిస్థాన్‌ను ఎఫ్ఏటిఎఫ్ జాబితాలో పెట్టడం వల్ల భారత దేశానికి సాపేక్షంగా శాంతి లభించినట్లు తెలిపారు. గడచిన పదేళ్ళలో ఎఫ్ఏటిఎఫ్ సమర్థవంతంగా పని చేస్తోందని చెప్పారు. ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలపై ఐక్య రాజ్య సమితి ప్రకటనలను అమలు చేయడానికి సమర్థవంతమైన సాధనంగా ఎఫ్ఏటిఎఫ్ పని చేస్తోందన్నారు. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం బాలాకోట్‌పై వైమానిక దాడులు చేయడం, అధికరణ 370ని రద్దు చేయడం చాలా గొప్ప విషయాలని, ఈ ఘనతలో అత్యధిక భాగం ఎఫ్ఏటిఎఫ్ గ్రే లిస్టింగ్‌కు, ఐక్యరాజ్య సమితి ప్రకటనలకు ఇవ్వవచ్చునని తెలిపారు. ఇబ్బందులను సృష్టించే దేశం (పాకిస్థాన్)లో ఉగ్రవాద మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కారణంగా అధికరణ 370 నిలిచిందన్నారు. ఎఫ్ఏటిఎఫ్ గ్రే లిస్ట్ నుంచి పాకిస్థాన్‌ను తొలగించడం వల్ల ఇప్పటికే భారత దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్నాయన్నారు. గ్రే లిస్టింగ్ నుంచి (పాకిస్థాన్‌ను) తొలగిస్తారనే చర్చ ప్రారంభమైనప్పటి నుంచి పరిస్థితులు దిగజారడం మొదలైందన్నారు. ఈ నేపథ్యంలో భారత దేశంలోని కట్టుదిట్టమైన భద్రతగల వ్యవస్థలపైన ఉగ్రవాద దాడులు మరింత పెరిగే అవకాశం ఉందని, మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తాము భావిస్తున్నామని తెలిపారు.

# విశాఖపట్నం అత్యాధునికమైన పరిపాలనా రాజధాని

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం అత్యాధునికమైన పరిపాలనా రాజధాని కానున్నట్లు రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ శ్రీకాకుళం జడ్పీటిసి సభ్యులు దివ్య ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రతిపాదను ఆయన అభినందించారు. మూడు రాజధానులు అయితే రాష్ట్రం సమగ్రమైన అభివృద్ధి చెందుతుందని వివరించారు. విశాఖపట్నానికి పోర్టు, రైల్వే స్టేషన్, జాతీయ రహదారి, తదితరమైన వసతులు ఉన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం అత్యాధునికమైన రాజధాని అని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్కువ ఖర్చుతోనే విశాఖ రాజధాని తయారు అవుతుందని వివరించారు. కోస్టల్ కారిడార్ వస్తే అత్యాధునికమైన అభివృద్ధి జరుగుతుందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, హార్బర్, పారిశ్రామిక అభివృద్ధి, వలసలు నివారణ, నిరుద్యోగం పోవాలని, మరిన్ని విద్యా సంస్థలు వస్తాయన్నారు. అవసరమైతే ఉద్యమాలకు నిలయమైన శ్రీకాకుళం జిల్లా ఉద్యమాలకు వెనుకాడబోమన్నారు. న్యాయ రాజధానిగా కర్నూలు, శాసన రాజధానిగా అమరావతి, పరిపాలన రాజధానిగా విశాఖపట్నంలను నిర్ణయించినట్లు వివరించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు రాజధానులు ప్రతి పాదన బలపరుస్తూ మూడు రాజధానులు ఏర్పాటు చేస్తే అభివృద్ధి అవశ్యకతను వివరించారు. వెనుకబడిన జిల్లా అయినందు వలన ఈ ప్రాంత ప్రజలు వలసలు వెళ్తున్నారని చెప్పారు. మూడు రాజధానులు వస్తే రాష్ట్రం అంతా సమిష్టిగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం జడ్పీటిసి సభ్యులు దివ్య మూడు రాజధానులు చేయాలని ప్రతిపాదించగా శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు రాజధానుల ప్రతిపాదనను బలపరుస్తూ మూడు రాజధానుల ప్రాధాన్యతను వివరించారు. శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ ప్రతిపాదనను బలపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆయన కొనియాడారు. శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ మూడు రాజధానుల ప్రతిపాదనను బలపరుస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు రాజధానులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ మూడు రాజధానుల ప్రతిపాదన అంశాన్ని బలపరుస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలని, ఈ ప్రాంతం అభివృద్ధికి విశాఖపట్నం పరిపాలన రాజధాని ఉండాలన్నారు. వచ్చిన అవకాశాన్ని అందరమూ సద్వినియోగం చేసుకుందామన్నారు. శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ మూడు రాజధానుల ప్రతిపాదన అంశాన్ని బలపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార వికేంద్రీకరణ చేయాలనే ఉద్దేశ్యంతో, మూడు ప్రాంతాల్లో వివిధ రాజధానులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలన రాజధాని ప్రతిపాదనను బలపరచారు.

కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ మూడు రాజధానులు చేయాలని, ఢిల్లీ, ముంబై, తదితర నగరాలకు దీటుగా విశాఖపట్నం తయారవుతుందన్నారు. కాళింగ కార్పొరేషన్ అధ్యక్షులు పి. తిలక్ మూడు రాజధానుల ప్రతిపాదనను బలపరచి విశాఖలో పరిపాలన రాజధాని అవశ్యకత గూర్చి వివరించారు. జడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య, సీతారాం, తదితర సభ్యులు మూడు రాజధానులు చేయాలన్నారు. మూడు రాజధానుల ప్రతిపాదనను జడ్పీటీసీ సభ్యులు, ఎంపిపిలు బలపరచారు. సమావేశానంతరం మూడు రాజధానులు పై తీర్మానించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు వి. కళావతి, రెడ్డి శాంతి, కంబాల జోగులు, డిసిసిబి అధ్యక్షలు కరిమి రాజేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, పేడాడ తిలక్, వివిధ కార్పొరేషన్ అధ్యక్షులు, జడ్పీటీసీలు ఎంపిపిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగనన్న క్రీడా సంబరాలు-2022 పోష్టర్ ను ఆవిష్కరించారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

**అయిదవరోజు పారాయణము**

**నవమాధ్యాయము**

యమదూతలు ప్రశ్నలకు చిరునగవుమోము కలవారైన విష్ణుదూతులు ఇలా భాషించసాగారు, ' ఓ యమదూతలారా! మేము విష్ణుదూతలము. మీ ప్రభువు మీకు విధించిన ధర్మాలేమిటి? పాపాత్ములెవరు? పుణ్యాత్ములెవరు? యమదండనకు అర్హులైన వారెవరు? అవన్నీ విపులీకరించి చెప్పండి?'

విష్ణుదూతల ప్రశ్నలకు యమదూతలిలా సమాధానమీయసాగారు. 'సూర్య, చంద్రాగ్ని వాయురాకాశ గోసంధ్యలూ దశదిశాకాలాలూ, వీనిని మానవుల యొక్క పాప పుణ్యాలకు సాక్షులుగా విచారించి వారిని మేము శిక్షిస్తాము, ఓ విష్ణుదేవతలారా! శ్రద్ధగా వినండి - వేద మార్గాన్ని విడిచిన స్వేచ్ఛాచారులూ, సాధుజన బహిష్కృతులు యమదండనార్హులు. బ్రాహ్మణునీ, గురువునీ, రోగిని పాదాలతో తాడించేవాడు, తల్లిదండ్రులతో కలహించేవాడు, అసత్యవాదీ, జంతుహింసకుడు, దానము చేసిన దానిని మరలా ఆశించేవాడు, డాంబికుడు, దయారహితుడు, పరభార్యాసంగముడు, సొమ్ములను తీసుకొని పక్షాన్ని అవలంబించేవాళ్లని, చేసిన దానాన్ని బైట పెట్టుకునే వానాని ,మిత్రద్రోహిని, కృతఘ్నులని, ఇతరుల పురుష సంతతిని చూసి ఏడ్చేవానిని, కన్యాశుల్కాలతో జీవించేవానిని, వాపీకూప తటాకాది నిర్మాణాటంకపరులని, తల్లిదండ్రుల శ్రాద్ధకర్మలను విడచినవానిని, కేవలం భోజనం గురించి ఆలోచించే వానిని, ఇతరులు చేసిన దానాన్ని నిరోధించే వానిని, నిత్యం స్నానసంధ్యాదులను విడిచిన వానిని, బ్రాహ్మణాశ్వ గోహత్య ఇత్యాది పాపాయుక్తులైన వారందరూ కూడా యమలోకంలో మాచేత దండించబడుతుంటారు.ఇక ఈ అజామిళు డంటారా? వీడు చేయని పాపమంటూ లేదు. బ్రాహ్మణ జన్యమెత్తి, దాసీ సంగమ లోలుడై చేయరాని పాపాలు చేసిన వీడు మీ విష్ణులోకానికెలా అర్హుడు!'

యమదూతల సమాధానాన్ని విని - విష్ణుపార్షదులిలా చెప్పసాగారు.

' ఓ యమదూతలారా! ఉత్తమ లోకార్హతకు కావలసిన పుణ్యాల గురించి మేము చెప్పేది కూడా వినండి. ఏ కారణము వలన గాని దుస్సంగమాన్ని వదలి సత్సంగములో కలిసేవాడు. నిత్యము దైవచింతనాపరుడు స్నాన సంధ్యా జపహోమతత్పరుడు మీ యమలోక గమనానికి అర్హులు కారు.

ఓ యమదూతలారా! అసూయారహితులై, జపాగ్నిహోత్ర నిర్వాహకులై, సర్వ కర్మలను సుగుణ బ్రహ్మార్పణము చేసే వారు - జలాన్నగోదాతలు, వృషోత్సర్జనా కర్తలూ యమలోకాన్ని పొందేందుకు అనర్హులు. విద్యాదాత(గురువులు),పరోపకారశీలురు, హరిపూజాప్రియులు, హరినామజపకులు, వివాహ - ఉపనయనాలను చేయించే వారు - అనాథ ప్రేత సంస్కారకర్తా - వీళ్లెవరూ మీ యమదండనలకు అర్హులు కారు. నిత్యము సాలగ్రామాన్ని అర్చించి, తత్తీర్థాన్ని పానము చేసే వాడు - తులసీకాష్ఠ మూలికలను ధరించేవాడు - గృహాంగణాలలో తులసిని పెంచేవాడు - భాగవతాన్ని పఠించేవాడు -పూజించేవాడు - వినేవాడు - సూర్యుడు మేష -తుల-మకర సంక్రాంతులందుండగా ప్రాత:స్నానమును ఆచరించేవాళ్లు - వీళ్లెవరూ కూడా మీ యమలోకానికి అనర్హులు. తెలిసిగాని - తెలియకగాని హరినాయ సంకీర్తనమును చేసే వాళ్లు - పాపవిముక్తులవుతారు. ఓ యమదూతలారా! ఇన్ని మాటలెందుకు? ఎవడైతే అవసాన కాలంలో ఒక్కసారైనా హరినామస్మరణ చేస్తున్నాడో వాడు విష్ణులోకానికే వస్తాడు.

ఈ విధముగా సాగుతున్న యమ, విష్ణుదూతల సంవాదాన్నంతటినీ వినిన అజామిళుడిలోని జీవుడు - తన శారీరక కృతదాసీ సాంగత్యాది పాపాలను తలంచుకుని దు:ఖిస్తూన్న జీవుడు - స్పృహామయుడై అచ్చెరువందాడు. 'ఇదేమి ఆశ్చర్యం? ఆ నల్లని కత్తులను ధరించిన యమదూతలు ఏమైపోయారు? నేనీ వైకుంఠములో ఎలా ఉండగలిగాను? పూర్వజన్మ పుణ్యము కాకపోతే నా జిహ్వపై హరినామమెలా వచ్చింది? నాకీ వైకుంఠము ఎలా ప్రాప్తించింది? అని తనలో తనే అనుకుంటూ హరిస్మరణము చేయసాగాడు. కాబటి రాజా! కేవలం హరినామస్మరణమే అంతటి ముక్తిప్రదమైనది. హరి ప్రియంకరమైన కార్తీక వ్రతమును ఆచరిస్తే ఎంతపుణ్యము కలుగుతుందో ఊహించు అంటూ అపాడు వశిష్ఠుడు.

**నవమాధ్యాస్సమాప్త:**

**దశమాధ్యాయము**

జనక ఉవాచ: 'వశిష్ఠా! ఈ అజామిళుడు పూర్వజన్మలో ఎవరు? ఏ పాపం వలన ఇలా పుట్టాడు? విష్ణుదూతల మాటలకు యమదూతలు ఎందుకు ఊరుకున్నాడు? వాళ్లు యమునికి ఏమని విన్నవించారు. అన్నీ సవిస్తరంగా చెప్పు'.

వశిష్ఠ ఉవాచ: నీవడిగిన ప్రశ్నలన్నిటికీ ఒక క్రమములో సమాధానాలు చెబుతాను విను. విష్ణుపారిషదుల చేత తిరస్కృతులైన యమదూతలు తమ ప్రభువైన యముని చేరి ఇలా చెప్పసాగారు.

యమదూతల ఆరోపణము - యముని ఉపదేశము:



'అయ్యా పాపాత్ముడునూ, దురాచారుడునూ, నిందిత కర్మాచరణపరుడు అయిన అజామిళుని యందలి జీవుని తెచ్చే సమయంలో - విష్ణుదూతలు మమ్మల్ని అడ్డగించి, అతనిని మా నుంచి విడిపించి, తమతో వైకుంఠానికి తీసికొని వెళ్లారు. వాళ్లను ఎదిరించ లేక మేమిలారిక్తహస్తులమై వచ్చాము' అని కింకరులు చెప్పినది విని, రవంత క్రోధోద్రిక్తుడైన సమవర్తిజ్ఞానదృష్టితో సమస్తాన్నీ అవలోకించినవాడై - కింకరులారా! కించిదపి పుణ్యవిహీనోపి - ఆ అజామిళుడనే పాపి, అంత్యకాలాన హరి నామస్మరణమును చేయడము వలన సమస్తపాపాలను నశింప జేసుకుని విష్ణుప్రియుడై, విష్ణుదూతలచేత తీసుకొని పోబడ్డాడు. తెలిసి తాకినా - తెలియక తాకినా దహించవలెనను కోరిక లేకపోయినప్పటికీ సమస్త జాతులను అగ్ని దహించునో అదే విధముగా - దుష్టాత్ములై, మహిమను తెలుసుకోలేకపోయినా - ఆ శ్రీహరి యొక్క నామస్మరణమును చేసినంత మాత్రము చేతనే వారి సమస్త పాపాలు దహించబడిపోతాయి. ఇక, భక్తి భావముతో స్మరించిన వారు కేవలము కైవల్యము కైవల్య పథగాములే అవుతారు' అంటూ సేవకులను ఎంతవరకూ చెప్పాలో అంతవరకూ మాత్రమే చెప్పి - యముడు మరింత పూర్వాలోచనా పరుడయ్యాడు.

**అజామిళుని పూర్వజన్మ:**

అజామిళుడు అతని పూర్వజన్మలో సౌరాష్ట్రదేశములో శివార్చకుడుగా వుండేవాడు. ఆ జన్మలో కూడా స్నానసంధ్యాచరణాది రహితుడు, దైవేతరచితస్తుడు,దైవద్రవ్యావహారి అయివుండేవాడు. బ్రాహ్మణుడయి వుండి కూడా ఆయుధపాణియై, దుష్టులతో స్నేహమును చేస్తూ తిరిగేవాడు. అర్చకుడయి వుండి కూడా వివిధాభరణభూషితుడై స్వేచ్ఛావిహారాలు చేసేవాడు. బహుభాషియై యవ్వనములో వుండేవాడు. ఆ కాలానికి అదే గ్రామంలో ఒక దరిద్ర బ్రాహ్మణుడుండేవాడు. అతడు దరిద్ర పీడితుడై, అన్నము కొరకై పట్టణములు, పల్లెలు తిరుగుతూ - యాయవార వృత్తిని అవలంబించి వున్నాడు. ఒకానొకసారి అతగాడు తనకు లభించిన యాయవార వస్తుజాలన్నంతటినీ మోసుకుని వచ్చి భార్యని పిలిచి - 'చాలా ఆకలిగా వుంది. సత్వరమే వంట చేయి. ముందు కాసిని మంచినీళ్లియ్యి. అవి త్రిగి రవంత ఉపశాంతిని పొందుతాను' అని అన్నాడు. కాని, యౌవనమదాశ్రితయై వున్న ఆ ఇల్లాలు భర్త ఎన్నిసార్లు పిలిచినా పట్టించుకోకుండా తన జారుని గురించే తలపోస్తూ వుండిపోయింది. అందుకు కోపించిన భర్త, చేతికందిన కర్రతో ఆమెను కొట్టాడు. తన కామపుటాలోచనలకు అంతరాయమును కలిగించాడనే కోపంతో తన ముష్టితో ఘాతించింది. అడలీ-బడలీ వనన ఆ బాపడు అందుకై పరితాపంతో ఆమెనూ, గృహాన్నీ వదిలిపెట్టి గ్రామాంతరము వెళ్లి, భిక్షాటనతో బ్రతకసాగాడు. మగడు ఇల్లు విడిచి వెళ్లిపోవడంతో మరింత తెగించిన ఆ జారిణి - మగడు తెచ్చినవన్నీ సుష్ఠుగా మేసి, మగడిచ్చినవన్నీ అలంకరించుకుని, మగడు తెచ్చిన మంచి చీరను కట్టుకుని, తాంబూల చర్వణము చేస్తూ - ఒకానొక రజకుని ఇంటికి వెళ్లి - ఆ రాత్రి తనతో సంభోగించవలసిందిగా కోరినది. కానీ, నీతిమంతుడైన ఆ రజకుడు, ఆమె కోరిన తప్పుడు పనికి అంగీకరించకపోవడంతో - వారిద్దరికి వాగ్వివాదం జరిగింది. అంతటితో వాంఛితార్థం నెరవేరని ఆ బ్రాహ్మణ జారిణి వీధినపడి రసికులను వెతుక్కుంటూ పోతూ ఇత: పూర్వం చెప్పబడిన ఈశ్వరాయార్చకుని చూసి - సురత క్రీడలకు ఆహ్వానించింది. బ్రాహ్మణుడైన వీడు - ఆమె పరస్త్రీ అని కూడా ఆలోచించకుండా - అంగీకరించి ఆ రాత్రంతా ఆమెతో సుఖించాడు. అయినప్పటాకీ ఆ జారిణి సద్వంశ సంజాత అయిన కారణంగా కామము చల్లారగానే తన దోషాన్ని తెలుసుకున్నదై, భరకతను వెతుక్కుంటూ వెళ్లి బ్రతిమాలి తెచ్చుకుని అది మొదలుగా అతని మాటలకు తుచ, తప్పకుండా బ్రతుకసాగింది.

ఇటువంటి పాపాలవలన మరణానంతరం ఆ శివార్చకుడు రౌరవాది మహానరకాలు అనుభవించి - సత్యనిష్ఠుడి కొడుకైన అజామిళుడుగా జన్మించి - కార్తీక పౌర్ణమినాటి శివసందర్శనం - అంత్యకాల హరిస్మరణల పుణ్యం వలన మోక్షాన్ని పొందాడు.

అనాటి శివార్చనకుని జన్మలో - ఇతనితో జారత్వ నెరపిన బ్రాహ్మణ జారిణి కూడా కొంతకాలానికి మరణించింది. నరకానుభవమును పొంది - కన్యాకుబ్జములోని ఛండాల గృహములో బాలికగా జన్మించింది. కాని ఆ - పిల్ల - తండ్రి గండాన పుట్టడంవలన - వాళ్లాపిల్లను అడవిలో వదలివేశారు. ఆ వనాంతర్గామియైన ఒక బ్రాహ్మణుడు బాలిక అరణ్యరోదనవినిచ జాలిపడి తనతో తీసికొని వెళ్లి, తన ఇంటి దాసీకి పెంపకానికి ఇచ్చాడు. ఆ దాసీదాని దగ్గర పెరిగిన ఈ పిల్లనే అనంతర కాలంలో అజామిళుడు దగ్గరకు తీసుకున్నాడు. మహారాజా! నువ్వడిగిన అజామిళుడి పూర్వగాథ ఇది. సమస్తమైన పాపములకు హరినామ స్మరణకన్నా మించిన ప్రాయశ్చిత్తము మరొకటి లేదు. అది సాధ్యము కానప్పుడే ఇతరేతర ధర్మశాస్త్రాది ప్రోక్త ప్రాయశ్చిత్త కర్మలను ఆచరించాల్సి వుంటుంది.

జనక నరపాలా! ఎవరి జిహ్వ హరిని కీర్తించదో, ఎవరి మనసు హరి చరణాలను ఆశ్రయించదో, ఎవరి చెవులు, శ్రీహరి సంకీర్తనలను ఆలకించవో వాళ్ల పాపాలు ఏవిధముగానూ కూడా నశించే అవకాశము లేదు. ఎవరైతే ఇతర చింతలన్నిటినీ విడిచి పెట్టి విష్ణువునే ధ్యానిస్తూ వుంటారో వారు తప్పనిసరిగా కైవల్యాన్ని పొందుతారనడంలో ఏమీ సందేహము లేదు! మెక్షసక్తులను మురహరి స్మరణ ఏవిధంగా సూక్ష్మమార్గమె - అదే విధముగా కార్తీక ధర్మాచరణమనే సూక్ష్మమార్గము కూడా మహోత్కృష్ట పుణ్యప్రదాయినయై పాతకాలను పారదోలుతుంది. పాపాలను నశింపచేసే శక్తి ఈ కార్తీక వ్రతాచరణకకు మాత్రమే వుండడము వలన, ఎవరైతే ఈ దివ్య వ్రతాన్ని ఆచరించరో, వాళ్లు నరక ప్రాప్తులవుతారని తెలుసుకో. పాపనాశనియైన ఈ కార్తీక మహాత్మ్యాన్ని ఆసక్తులైన వారికి - పావన హృదయంతో ఈ మహాత్మ్యాన్ని వినిపించేవాడు వైకుంఠగతుడై విష్ణువుతో కలిసి సుఖించుతాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే నవమ, దశమ అధ్యాయౌ సమాప్తౌ(తొమ్మిది, పది అధ్యాయములు)**

**అయిదవ రోజు పారాయణము సమాప్తము**

**ఆరవరోజు పారాయణము**

**ఏకాదశాధ్యాయము**

వశిష్ఠ ఉవాచ: ఓ మహారాజా! కార్తీకమాసములో శ్రీహరిని ఎవరైతే అవిసెపూలతో పూజిస్తారో వాళ్లకి చాంద్రాయణ ఫలము కలుగుతుంది. గరికతోనూ, కుశలతోనూ పూజించే వాళ్లు పాపవిముకులై వైకుంఠమును పొందుతారు. చిత్రవర్ణ వస్త్రాన్ని శ్రీహరికి సమర్పించిన వాళ్లు మోక్షమును పొందుతారు. కార్తీక స్నానాచరణమును చేసి విష్ణుసన్నిధిని దీపమాలికను వుంచే వాళ్లూ, వైకుంఠపురాణ పాఠకులు, శ్రోతలు కూడా విగతపాపులై పరమపదాన్ని చేరుతారు. అందుకు ఉదాహరణగా మాత్రాననే సర్వపాపాలను సమయింపచేసేదే - ఆయురారోగ్యదాయినీ - అయిన ఒక కథను వినిపిస్తాను విను.

కళింగ దేశీయుడైన మంధరుడనే ఒకానొక బ్రాహ్మణుడు స్నానసంధ్యా వందనాలన్నిటినీ విసర్జించి, పరులకు కూలిపని చేస్తూ వుండేవాడు. అతనికి పతివ్రత, సర్వసాముద్రికాది శుభలక్షణసంపన్నా, సద్గుణ సముచ్ఛయము చేత 'సుశీల' అని పిలువబడే భార్య వుండేది. భర్త ఎంత దుర్మార్గుడైనా కూడా, అతని యందు రాగబే తప్ప ద్వేషము లేనిదై, పాతివ్రత్య నిష్ఠాపరురాలయి వుండేది. కొన్నాళ్ల తరువాత, కూలితో జీవించడం కష్టమని భావించిన మంధరుడు వనగతుడై, ఖడ్గపాణియై, దారులు కాసి బాటసారులను కొట్టి - వారి నుండి ధనమును అపహరిస్తూ కాలం గడపసాగాడు. ఆ దొంగసొత్తును ఇరుగు పొరుగు దేశాలకు తీసుకొనిపోయి, అమ్మి, ఆ సొమ్ముతో కుటుంబ పోషణ చేసేవాడు. ఒకసారి దొంగతనానికై దారికాసి వున్న మంధరుడు బాటసారియైన ఒకానొక బ్రాహ్మణునిని పట్టుకొని - అక్కడి మర్రిచెట్టుకు కట్టివేసి, ఆ బాపని ద్రవ్యాన్నంతనూ అపహరించేశాడు. ఇంతలో అటుగా వచ్చిన పరమ క్రూరుడైన ఒక కిరితకుడు - దోచుకొనిన మంధరుడినీ, దోచుకోబడి, బంధితుడై వున్న బ్రాహ్మణునినీ ఇద్దరినీ కూడా చంపివేసి, ఆ ద్రవ్యాన్ని తాను హరించుకుపోబోయాడు. కాని, అదే సమయానికి అక్కడి కిరాత, మంధర, బ్రాహ్మణుల నుండి వచ్చే నరవాసనను పసిగట్టిన చేరువగుహాలోని ఖడ్గంతోనూ ఒకరినొకరు ప్రహరించుకున్నారు. ఆ జగడంలో పులి, కిరాతకుడు కూడా ఏకకాలంలో మరణించారు. ఆ విధముగా మరటనించిన విప్ర, మంధర, వ్యాఘ్ర, కిరాతకుల జీవుల నలుగురూ యమలోకమును చేరి, కాలసూత్రమనే నరకాన్ని పొందారు. యమకింకరులు ఆ నలుగురినీ - పురుగులు, అమేథ్యముతో నిండి వున్నతప్త రక్తకూపంలో పడవేశారు.

ఇక భూలోకములో, భర్త మరణవార్త తెలియని మంధరుని భార్యయైన సుశీల మాత్రము నిత్యం భర్తృ ధ్యానాన్నే చేస్తూ ధర్మవర్తనతో, హరిభక్తితో, సజ్జన సాంగత్యముతో జీవించసాగింది. ఒకనాడు నిరంతర హరినామ సంకీర్తనా తత్పరుడు, సర్వ్యులయందునా భగవంతుని దర్శించువాడు, నిత్యానంద నర్తనుడు అయిన ఒకానొక యతీశ్వరుడు - ఈ సుశీల ఇంటికి వచ్చాడు. ఆమె శ్రద్ధాభక్తులతో అతనకి భిక్ష వేసి ' అయ్యా! నా భర్త కార్యార్థిమై వెళ్లి వున్నాడు. ఇంటలేడు, నేను ఏకాకినై ఆయన ధ్యానములోనే కాలమును గడుపుతున్నాను' అని విన్నవించుకుంది. అందులాకా యతి ' అమ్మాయీ! ఆవేదనపడకు, ఇది కార్తీక పూర్ణిమా మహాపర్వదినము. ఈ రోజు సాయంకాలము నీ ఇంట పురాణ పఠనాశ్రవణాదులు ఏర్పాటుచేయి. అందుకుగాను ఒక దీపము చాలా అవసరము. దీపానికి తగినంత నూనె నాదగ్గర వుంది. నీవు వత్తిని - ప్రమిదను సమర్పించినట్టయితే - దీపమును వెలిగించవచ్చును' అని సలహా ఇచ్చాడు.

ఆ యతిశ్రేష్ఠుని మాటలనంగీకరించి సుశీల తక్షణమే గోమయముతో ఇల్లంతా చక్కగా అలికి పంచరంగుల ముగులను పెట్టినది. ప్రత్తిని శుభ్రపరియి, రెండు వత్తులను చేసి, యతీశ్వరుని వద్ద నూనెతో వాటిని వెలిగించి శ్రీహరికి సమర్పించినది. యతి, ఆ దీపసహితముగా, - విష్ణువును పూజించి, మనశ్శుద్ధి కోసం పురాణ పఠనమును ఆరంభించాడు.సుశీల పరిసరాల ఇండ్లకు వెళ్లి, వారందరినీ పురాణ శ్రవణానికి ఆహ్వానించినది. అందరి నడుమాతాను కూడా ఏకాగ్రచిత్తయై ఆ పురాణానిన వింది. అనంతరము ఆమెకు శుభాశీస్సులు అందించి యతీశ్వరుడు వెళ్లిపోయాడు. నిరంతర హరిసేవనము వలన క్రమక్రమముగా ఆమె జ్ఞానియై, తదుపరిని కాలధర్మమును చెందినది.

తత్‌క్షణమే శంఖ చక్రాంకితులు, చతుర్బాహువులు, పద్మాక్షులు, పీతాంబరధరులు అయిన విష్ణుదూతలు - నందనవన, సుందర మందారాది సుమాలతోను రత్నమౌక్తిక ప్రవాళాదులతోనూ నిర్మించిన మాలికాంబరాభరణాలంకృతమై వున్న దివ్య విమానాన్ని తెచ్చి - సుశీలను అందు అధిరోహింప చేసి వైకుంఠానికి తీసుకుపోసాగారు. అందులో వెళుతున్న సుశీల మార్గమధ్యములోని నరకములో మరి ముగ్గురు జీవులతో కలిసి బాధలు పడుతున్న తన భర్తను గుర్తించి, విమానాన్ని ఆపించి - తత్కారణమేమిటో తెలుపవలసిందిగా విష్ణు పారిషదులను కోరింది. అందుకు వారు ' అమ్మా! నీ భర్తయైన ఆ మంధరుడు విప్రకుల సంజాతుడైనప్పటికీ కూడా వేదాచారాలను వినరి&.ంచి కూలియై, మరి కొన్నాళ్ళు దొంగయై, దుర్మార్గప్రవర్తన వలన ఇలా నరకాన్ని అనుభవిస్తున్నాడు. అతనితో బాటే వున్న మరొక బ్రాహ్మణుడు మిత్రద్రోహి, మిత్రుడొకనిని చంపి అతని ధనముతో పరదేశాలకు పారిపోబోతూ నీ భర్త చేత బంధితుడయ్యాడు. అతగాడి పాపాలకుగాను అతడు నరకము పొందాడు. మూడవవాడు కిరాతకుడు. బంధితుడైన ఆ బ్రాహ్మణునినీ, నీ భర్తను కూడా చంపివేసిన పాపానికిగాను ఇతడు నరకమును చేరవలసి వచ్చినది. ఇక నాలుగవ జీవి ఒక పులి. ఆ పులి అత: పూర్వజన్మలో ద్రావిడ బ్రాహ్మణుడై వుండి - ద్వాదశినాడు భక్షాభక్ష్య విచక్షణా రహితుడై ఆచరించిన తైలాదికభోజనాదుల వలన నరకమును పొంది - పులిగా పుట్టి - ఈ కిరాతకుని తోడి జగడముతో అతనితో బాటే నరకాన్ని చేరాడు. ఈ నలుగురి నరకయాతనలకు కారణాలివే తల్లీ'! అని చెప్పారు.

ఆ మీదట సుశీలవిష్ణుదూతలను చూసి - ఏ పుణ్యము చేసినట్టయితే వాళ్లకా నరకము తప్పుతుందో చెప్పుడని కోరగా, వైష్ణవులు కార్తీక మాసములో నీచేత ఆచర్చిబడిన పురాణ శ్రవణ ఫలితాన్ని ధారపోయడము వలన నీ భర్త- పురాణ శ్రవణార్థమై నువ్వు ఇంటింటికి వెళ్లి ప్రజలను పిలిచిన పుణ్యమును ధరబోయడము వలన మిత్రద్రోహిమైన బ్రాహ్మణుడు - ఆ పురాణ శరణార్థమై నువ్వు సమర్పించిన రెండు వత్తుల పుణ్యమును చెరినగముగా ధరపోయడము వలన కిరాత వ్యాఘ్రాలు నరకము నుంచి ముక్తిని పొందుతారు అని పలికారు. అలా వాళ్లు చెప్పిదే తడవుగా సుశీల ఆయా విధాలుగా తన పుణ్యాలను వారికి ధారబోయడముతో ఆ నలగురూ నరకము నుండి విముక్తులై దివ్య విమానారూఢులై సుశీలను వివిధ రూపాలుగా ప్రశంసిస్తూ మహాజ్ఞానులు పొందే ముక్తి పదానికై తీసుకుపోబడ్డారు.కాబట్టి ఓ జనక మహారాజా! కార్తీకమాసములో చేసే పురాణ శ్రవణము వలన హరిలోకమును తప్పనిసరిగా పొందుతారని తెలుసుకో.

**ఏకాదశోధ్యాయ స్సమాప్త: (పదకొండవ అధ్యాయము)**

**ద్వాదశాధ్యాయము (వశిష్ఠ ప్రవచనం)**

పున: వశిష్ఠుడు జనకునికిలా చెప్పసాగాడు: 'ఓ రాజా! కార్తీమాసములో వచ్చే సోమవార మహాత్మ్యమును విని వున్నావు. ఆ కార్తీక సోమవారము ఎంత ఫలాన్నిస్తుందో అంతకంటే కార్తీక శని త్రయోదశి - వందరెట్లు, శుక్ల పాడ్యమి - లక్షరెట్లు, శుక్ల ఏకాదశి- కోటిరెట్లు, ద్వాదశి లెక్కలేనంత అనంతమైన ఫలాలనూ అదనముగా ప్రసాదిస్తాయి. మోహము, చేతనైనాసరే శ్లుక్ల ఏకాదశినాడు ఉపవసించి, మరునాడు(ద్వాదశి) బ్రాహ్మణయుక్తులై పారాయణ చేసే వాళ్లు సాయుజ్య మోక్షాన్ని పొందుతారు. ఈ కార్తీక శుద్ధ ద్వాదశినాడు అన్నదానమును చేసిన వారికి సమస్త సంపదలు అభివృద్ధి చెందుతాయి. రాజా! సూర్యగ్రహణ సమయములో గంగా తీరములో కోటి మంది బ్రాహ్మణులకు అన్నసమారాధన చేయడము వలన ఎంత పుణ్యము కలుగుతుందో అంత పుణ్యము కూడా కేవలం కార్తీక ద్వాదశినాడు ఒక్క బ్రాహ్మణునికి అన్నమును పెట్టడము వలన కలుగుతుంది. వేయి గ్రహణపర్వాలు, పదివేల వ్యతీపాత యోగాలు, లక్ష అమావాస్యాపర్వాలు ఏకమైనా కూడా - ఒక్క కార్తీక ద్వాదశిలో పదహారవవంతు కూడా చేయమని తెలుసుకో. మనకు ఉన్న తిథులలో పుణ్యప్రదాలైన తిథులెన్నయినా వుండవచ్చును గాక, కాని - వాటన్నింటికంటే కూడా సాక్షాద్విష్ణు ప్రీతికరమైన ఈ కార్తీక ద్వాదశి అత్యంత ఫలప్రదమని మర్చిపోకు.

**ద్వాదశి దానములు**

ఏకాదశినాడు రాత్రి యామముండగా కార్తీక శుద్ధ ద్వాదశినాడు క్షీర సముద్రము నుండి శ్రీహరి నిద్రలేస్తాడు. అందువలన దీనికి హరిబోధినీ ద్వాదశి అనే పేరు వచ్చింది. అటు వంటి ఈ హరిబోధినినాడు ఏవరైతే ఒక్క బ్రాహ్మణునికైనా అన్నదానమును చేస్తారో, వాళ్లు ఇహములో భోగాను సేవనాన్నీ, వరములో భోగిశయనామ సేవనాన్నీ పొందుతారు. కార్తీక ద్వాదశినాడు పెరుగు - అన్నదానం చేయడం సర్వోత్కృష్ఠమైన దానముగా చెప్పబడుతూ వుంది. ఎవరైతే ఈ ద్వాదశినాడు పాలిచ్చే ఆవును, వెండి డెక్కలు, బంగారు కొమ్ములతో అలంకరించి పూజించి దూడతో సహా గోదానము చేస్తారో వాళ్లు ఆ ఆవు శరీరంపై ఎన్ని రోమాలైతే వుంటాయో, అన్ని వేల సంవత్సరాలు స్వర్గములో నివసిస్తారు. ఈ రోజు వస్త్రదానము చేసిన వాళ్లు సంచితార్థాలన్నీ సమసిపోయి వైకుంఠాన్ని చెందుతారానడంలో ఎటువంటి వివాదము లేదు. ఓ మహారాజా! ఎవరైతే కార్తీక శుద్ధ ద్వాదశినాడు సాలగ్రామాన్ని, బంగారపు తులసివృక్షాన్ని - దక్షిణా సమేతముగా దానము చేస్తారో వాళ్లు - చతుస్సాగర పర్యంతమైన సమస్త భూమండలాన్నీ దానము చేసినంత పుణ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు నిదర్శనముగా ఒక గాథను చెబుతాను విను.

**(తరువాయి రేపటి సంచికలో)**

# ప్రతి విషయాన్నీ మర్చిపోతున్నారా.. వీటిని తినండి



శరీరంలోని నిమిషాల మార్పుల నుండి మానసిక ఆరోగ్యంలో తేడాలు, పెరుగుతున్న మతిమరుపు వరకు, నిపుణులు తినే ఆహారం, జ్ఞాపకశక్తి, మెదడు పనితీరు, తార్కికం మధ్య బలమైన సంబంధం ఉందని నమ్ముతారు. 30 ఏళ్ళ తర్వాత ఆహారం మెదడు ఆరోగ్యాన్ని, జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరుస్తుందో తెలుసుకుందాం.

డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రచురించిన ఓ నివేదిక ప్రకారం, అధ్యయనం ఒమేగా 3, హిప్పోకాంపల్ వాల్యూమ్‌ల మధ్య లింక్‌ను ఏర్పాటు చేసిందని, ఇది జ్ఞాపకశక్తి పనితీరు, అభ్యాస సామర్థ్యంతో పాటు తార్కికం, తార్కిక ఆలోచనలకు సహాయపడుతుంది. వృద్ధులు, మధ్య వయస్సు ఉన్నవారు. పెద్దవారిలో.

జ్ఞాపకశక్తి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడే ఆహారాలు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా తీసుకోవడం వల్ల మెదడు కణాలు, కణజాలాలను పునరుత్పత్తి చేయడంలో, మరమ్మతు చేయడంలో క్రమంగా సహాయపడుతుంది. అంతేకాకుండా, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల డిమెన్షియా, అల్జీమర్స్ వ్యాధి పురోగతిని మందగించడంలో సహాయపడుతుందని శాస్త్రీయంగా నిర్ధారించబడింది. అవిసెగింజలు, అవకాడో, కొవ్వు చేపలు, లీన్ మీట్, పాలు, చియా గింజలు, బాదం వంటి కొన్ని ఆహారాలు. అంతేకాకుండా, ఈ ఫుడ్స్ తీసుకుంటే మెదడు కణాల ప్రేరణను పెరిగి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

అయితే, పైన చెప్పినవన్నీ తినడంతో పాటు మానసికంగా దృఢంగా ఉండేందుకు ధ్యానం చేయడం, బాగా నిద్రపోవడం, చిన్న చిన్న పజిల్స్ ఫిల్ చేయడం, సోషలైజ్డ్‌గా ఉండడం, ఆనందంగా ఉండేలా చూడడం ముఖ్యమే. వీలైనంత వరకు ఒత్తిడికి చాలా వరకూ దూరంగా ఉండాలి. దీని కోసం యోగా, ధ్యానం వంటివి రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయాలి. బాడీకి వీలైనంతగా నీటిని తీసుకోవడం కూడా ముఖ్యమేనని మరిచిపోవద్దు. ఏదైనా సమస్య గురించి మనసులోని మదనపడిపోకుండా పాజిటీవ్‌గా ఆలోచించడం అలవాటు చేసుకోవడం మరిచిపోవద్దంటున్నారు నిపుణులు. ఇలా నేచురల్‌గానే మీ బ్రెయిన్‌ని షార్ప్‌గా పనిచేసేలా చేయొచ్చు.

# కుదళ్ల నుండి బలమైన జుట్టు కోసం గుడ్డు, మయోన్నైస్, అవొకాడో ఫార్ములా ప్యాక్



జుట్టు సంరక్షణ విషయంలో సవాళ్లను లేవనెత్తే పరిస్థితి ఎప్పుడూ ఉంటుంది. జుట్టు రాలడం ప్రధాన సమస్య. కానీ మనలో చాలామంది ఈ సంక్షోభాన్ని శాశ్వతంగా తొలగించడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. తరచుగా మన స్వంత అలవాట్ల వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. అది ఏమిటో తెలుసుకోవడానికి మనం మొదట శ్రద్ధ వహించాలి.

చుండ్రు, జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోవడం వంటివన్నీ జుట్టు డ్యామేజ్‌కి సాధారణ కారణాలు. కానీ అవకాడో మరియు మయోనైస్ జుట్టు ఆరోగ్యాన్ని పెంచడానికి చాలా అవసరం. ఇది జుట్టుకు అందించే ప్రయోజనాలు అనేకం.

ఎలా సిద్ధం చేయాలి కొంచెం మయోనైస్ తీసుకుని, బాగా పండిన అవకాడోతో కలపండి. ఈ రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసి, దానికి కాస్త గుడ్డులోని తెల్లసొన వేయాలి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టుకు పట్టించండి. ఆ తర్వాత టోపీ ఆకారంలో జుట్టు మీద ఉంచి కవర్ చేయాలి. అరగంట తర్వాత తేలికపాటి షాంపూని ఉపయోగించి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవచ్చు. ఇది మీ జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

జుట్టు ఆరోగ్యం కోల్పోవడం అనేది చాలా మందిని ఆపేస్తుంది. మీరు నూనెను కొనుగోలు చేసినప్పుడు మరియు దాని కోసం ఒక పరిష్కారాన్ని కనుగొన్నప్పుడు, అది ఇప్పటికే ఉన్న జుట్టును తొలగిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, అవకాడో మయోనైజ్ పేస్ట్ జుట్టుకు అప్లై చేయవచ్చు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

నల్ల జుట్టు కోసం హెయిర్ షాఫ్ట్‌ల మధ్య రాగి రంగు మారడం అనేది అనారోగ్య జుట్టుకు సంబంధించిన ముఖ్యమైన సంకేతాలలో ఒకటి. ఈ హెయిర్ మాస్‌ను అప్లై చేయడం ద్వారా జుట్టు యొక్క రాగి రంగును మార్చడానికి మరియు జుట్టుకు చక్కని నల్లని రంగును ఇవ్వడానికి సహాయపడుతుంది. జుట్టు ఆరోగ్య సంరక్షణపై ఎలాంటి సందేహాలు లేకుండా మనం ఈహెయిర్‌మాస్క్‌ని ఉపయోగించవచ్చు.

స్ప్లిట్ చివరలు స్ప్లిట్ ఎండ్స్ అనేది చాలా సాధారణ జుట్టు సమస్య కాదు. ఇది అనారోగ్య జుట్టును సూచిస్తుంది. దీనిని పరిష్కరించడానికి మనం ఈ ప్రత్యేకమైన హెయిర్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. ఇది స్ప్లిట్ చివరలను పరిగణిస్తుంది మరియు జుట్టుకు షైన్ మరియు రంగును జోడిస్తుంది.

జుట్టు రాలడం జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే అంశం. మీరు పరిష్కారం కోసం చూస్తున్నప్పుడు ఈ హెయిర్ మాస్క్‌ని ప్రయత్నించవచ్చు. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఆరోగ్య పరంగా, ఈ హెయిర్ మాస్క్ జుట్టును మెరిసేలా మరియు ఆరోగ్యంగా మార్చడానికి ఉత్తమ మార్గంగా చెప్పబడింది.

తెల్ల జుట్టు అకాల గ్రేయింగ్ వంటి అసౌకర్యాలు మీ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయనడంలో సందేహం లేదు. అది పోగొట్టుకోవడానికి, రంగు పెరగడానికి, తలపై వెండి గీతలు పోవడానికి ఈ హెయిర్ మాస్క్ సరిపోతుంది. ఇది వివిధ జుట్టు ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది మరియు జుట్టుకు మెరుపును జోడిస్తుంది.

# వైరల్ ఇన్ఫెక్షన్లతో ఇబ్బంది పడుతున్నారా.. ఓ సారి తులసి, అల్లం వాడి చూడండి



సాధారణంగా చలి కాలంలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. వైరస్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు రోగనిరోధకతకు అంతరాయం కలుగుతుంది. వీటి కారణంగా వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముక్కు, గొంతు, నాడీ, జీర్ణ సమస్యలు సర్వసాధారణమైపోతాయి. దగ్గు, తుమ్ములు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వ్యాప్తికి కారణమయ్యే అనేక అంశాలు ఉన్నాయి. అయితే వీటి బారిన పడ్డాక చాలా మంది ఆస్పత్రులకు వెళ్తుంటారు. వైద్యులు సూచించిన మందులను వేసుకుంటుంటారు. అయితే చికిత్స కన్నా నివారణ మేలు అన్నట్లుగా వైరల్ ఇన్ఫెక్షన్ల బారిన పడకముందే కొన్ని చిట్కాలు పాటిస్తే మంచి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. తులసి.. చలికాలం వస్తున్నందున ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. శ్వాసకోశ సమస్యలకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్‌ను నివారించడంలో సహాయపడే అత్యంత శక్తివంతమైన మూలికలలో తులసి ఒకటని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇది దగ్గును తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. లివర్ డిటాక్స్ సపోర్టును అందిస్తుంది. తులసిలో వైరస్‌తో పోరాడే అనేక యాంటీ-మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి.

అల్లం.. ఇందులో జింజెరాల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. అల్లంలోని యాంటీ-మెడిసినల్ లక్షణాలు ప్రభావవంతంగా నిరూపితమయ్యాయి. దగ్గు, జలుబు, గొంతు నొప్పిని అరికట్టడంలో చక్కగా ఉపయోగపడతాయి. తులసి, అల్లం, తేనె ను తగినంత పరిమాణంలో మిక్స్ చేసుకుని ఉపయోగిస్తే మంచి లాభాలు ఉంటాయి. ఈ సమ్మేళనం వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న రోగులను త్వరగా నయం చేయడానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో ఉండే ఔషధ గుణాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

తులసి లో ఉండే ఔషధాలు ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి సహాయపడుతుంది. ఆయుర్వేద మూలికలలో కాల్షియం, విటమిన్లు ఎ, సి, జింక్, ఐరన్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉండటం వల్ల వైరల్ ఇన్ఫెక్షన్లను నయం చేయడం సులభం అవుతుంది. మూలికలను నీటిలో ఉడకబెట్టి, ఆపై తేనెతో సేవించవచ్చు. లేదా టీ రూపంలో తీసుకోవచ్చు.

# బెల్లీ ఫ్యాట్‌తో ఇబ్బంది పడుతున్నారా..? బొప్పాయిని ఇలా తింటే నడుము సన్నబడుతుందట..



ఆధునిక కాలంలో చాలామంది.. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి నాటినుంచి బరువు పెరగడం, బెల్లీ ఫ్యాట్ లాంటి సమస్యలతో సతమతమవుతున్నారు. మీరు కూడా స్థూలకాయం లాంటి సమస్యతో బాధపడుతుంటే.. బొప్పాయి తినడం ప్రారంభించాలని నిపుణులు సూచిస్తున్యనారు. ఇది మీ పొట్టను శుభ్రంగా ఉంచడమే కాకుండా.. మీ శరీరంలో అనేక పోషకాలను భర్తీ చేస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కావున మీరు తీసుకునే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మరోవైపు బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. బొప్పాయి బాగా సహాయపడుతుంది.

ఇంకా బరువు తగ్గడానికి బొప్పాయిని ఎలా తినవచ్చు..?

బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గించడానిక బొప్పాయి పండును ఈ విధంగా తినండి

బొప్పాయి-పెరుగు: బెల్లీ ఫ్యాట్ తో ఇబ్బంది పడుతుంటే మీరు ఉదయాన్నే అల్పాహారంలో పెరుగులో కట్ చేసిన బొప్పాయిని తినవచ్చు. మీరు ఇందులో మరికొన్ని పండ్లను కూడా చేర్చుకోవచ్చు. ఇందులో నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ కూడా తీసుకోవచ్చు. ఇది తింటే చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది. అతిగా తినకుండా ఉంటారు.

పాలు-బొప్పాయి: ఉదయాన్ని భారీగా అల్పాహారం తినాలనుకుంటే బొప్పాయి ట్రై చేయవచ్చు. ఒక గ్లాసు క్రీమ్ పాలు-బొప్పాయి కలిపి తీసుకోవాలి. దీనితో మీకు ప్రొటీన్లు కూడా అందుతాయి. మీ కడుపు చాలా గంటలపాటు నిండి ఉంటుంది. ఇంకా ఆరోగ్యానికి కూడా మంచిది. దీంతో నడుము స్లిమ్ అవ్వడమే కాకుండా బరువు తగ్గుతారు.

బొప్పాయి చాట్: సాదా బొప్పాయి తినడానికి ఇష్టపడకపోతే.. బొప్పాయి చాట్‌ను తయారు చేసి కూడా తినవచ్చు. దీని కోసం, బొప్పాయిని ముక్కలుగా కట్ చేసి దానిపై నల్ల ఉప్పు, నల్ల మిరియాల పొడిని చల్లుకోండి. ఇప్పుడు దానిని ఆస్వాదిస్తూ తినండి.

స్నాక్స్: ఇంకా.. బొప్పాయిని స్నాక్స్, సలాడ్ రూపంలో కూడా తినవచ్చు. రోజూ తింటే.. జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు.. బరువు తగ్గుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# చలికాలంలో కళ్లు పొడిబారిపోతున్నాయా.. లైట్ తీసుకోవద్దు.. నిపుణుల వార్నింగ్



చలిపులి పంజా విసురుతోంది. సీజన్ ఆరంభంలోనే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతూ వణుకు పుట్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో దగ్గు, జలుబు సాధారణమే. వీటితో పాటు చల్లని గాలుల వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అంతే కాకుండా కంటి ఆరోగ్యానికి చలి ఇబ్బంది కలిగిస్తుంది. వేసవితో పోలిస్తే శీతాకాలంలో కళ్లలో తేమ తక్కువగా ఉంటుంది. అయితే కొందరు వ్యక్తులు ఐ డ్రాప్స్ ద్వారా కళ్లను తేమగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే చలికాలంలో కళ్లు ఎందుకు పొడిబారుతాయో తెలుసా. ఇదేమైనా తీవ్రమైన సమస్యా. అనే అనుమానాలు మనకు కలుగుతాయి. శీతాకాలపు నెలలకు వాతావరణం, ఉష్ణోగ్రతలో మార్పులు వంటి కారణాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి ముఖం పై వీచే చల్లని గాలులు కళ్లు పొడి బారడానికి కారణం కావచ్చు. చలికాలంలో హీటింగ్ పరికరాల వినియోగం పెరగడం వల్ల, ఇండోర్ ఉష్ణోగ్రత కూడా కళ్లు పొడిబారడానికి దారితీయవచ్చు. గ్రంథులు తగినంత తేమను కలిగి ఉండటానికి తగినంత కన్నీళ్లను ఉత్పత్తి చేయకపోవడం వల్ల కళ్లు ఎండిపోయినట్లు కనిపిస్తాయి. కొన్ని మందులు కూడా సైడ్ ఎఫెక్ట్‌గా కళ్లు పొడిబారడానికి కారణమవుతాయి.

పొడి కళ్లతో బాధపడే వారికి దురద, గొంతు నొప్పి, ఎక్కువ కాంతిని చూడలేకపోవడం వంటివి లక్షణాలుగా చెప్పవచ్చు. అంతే కాకుండా కళ్లు సరిగా కనిపించకపోవడం, ఎక్కువగా నీరు కారడాన్ని గమనించవచ్చు. పొడి కళ్లతో బాధపడే వారికి అందించే చికిత్స సమస్య తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్‌లను క్రమం తప్పకుండా వాడే కొంత మందికి ఇలాంటి పరిస్థితి రావచ్చు. ఇలాంటి సందర్భాల్లో డాక్టర్లు సూచించిన కంటి చుక్కలు వాడాలి. కొన్నిసార్లు గాలిలో తేమ లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తాయి.

# సైక్లింగ్ అందరికీ మంచిది కాదా, ఎవరు సైక్లింగ్ చేయకూడదు



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు రోజూ చేసే వివిధ రకాల వ్యాయామ ప్రక్రియల్లో కీలకమైంది సైక్లింగ్. బాడీని పూర్తి ఫిట్‌గా ఉంచుతుంది. అందుకే వైద్యులు కూడా సైక్లింగ్ చేయమని సూచిస్తుంటారు. అదే సమయంలో కొంతమందికి సైక్లింగ్ లేని సమస్యలకు కారణమౌతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

మెరుగైన ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటు ఎక్సర్‌సైజ్ కూడా అవసరం. ఎక్సర్ సైజ్ వల్ల బాడీ మొత్తం ఫిట్ గా, ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ క్రమం తప్పకుండా జిమ్ కు వెళ్లి ఎక్సర్ సైజ్ చేసే తీరిక లేనప్పుడు లేదా జిమ్ వర్కవుట్స్ ఇష్టం లేక..సైక్లింగ్ అలవాటు చేసుకుంటారు. నిస్సందేహంగా సైక్లింగ్ ఆరోగ్యానికి చాలా మంచిది. సైక్లింగ్ వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందంటారు. సైక్లింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచడమే కాకుండా..మానసిక ఆరోగ్యాన్ని కూడా కలగజేస్తుంది. మరి సైక్లింగ్ అందరికీ ప్రయోజనం కాదా అంటే కాదనే సమాధానం వస్తోంది. సైక్లింగ్ కొంతమందికి లేని సమస్యల్ని తెచ్చిపెడుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎవరు సైక్లింగ్ చేయకూడదో తెలుసుకుందాం..

**సైక్లింగ్ లాభాలు:** ప్రతిరోజూ క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దాంతోపాటు రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా హార్ట్ స్ట్రోక్ ముప్పు తగ్గిపోతుంది. సైక్లింగ్ కారణంగా అధిక బరువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. బరువు తగ్గేందుకు సైక్లింగ్ మంచి మార్గం.

సైక్లింగ్ వల్ల మానసిక ఆరోగ్యం లభిస్తుంది. రోజూ సైక్లింగ్ చేస్తుంటే..ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యల్ని జయించవచ్చు. సైక్లింగ్ కారణంగా హిప్పోక్యాంపస్ లో మజిల్స్ నిర్మాణంలో దోహదమౌతుంది. సైక్లింగ్ జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది.

**సైక్లింగ్ ఎవరు చేయకూడదు** : జాయింట్ పెయిన్స్ , కీళ్ల నొప్పుల సమస్య ఉన్నవాళ్లు సైక్లింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదు. ఈ సమస్యలున్నవాళ్లు సైకిల్ తొక్కడం వల్ల సమస్య మరింత జటిలమౌతుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవాళ్లు ముఖ్యంగా ఆస్తమా, బ్రోంకైటిస్ వంటి పరిస్థితుల్లో సైకిల్ తొక్కకూడదు. సైక్లింగ్ సమయంలో బయట గాలి పీలుస్తున్నప్పుడు గుండె వేగం పెరిగి ఆస్తమా ఎటాక్ కావచ్చు.

# పెసలను రోజూ ఇలా తింటే గుండె పదిలం.. ఆ సమస్యల నుంచి కూడా ఉపశమనం



పప్పు దినుసులు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది ప్రజలు తమ ఆహారంలో పప్పు, చపాతీ, అన్నం చేర్చుకోవడానికి ఇదే కారణం.. పప్పుల్లో ప్రొటిన్లు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే.. ప్రొటీన్లకు మూలమైన అనేక రకాల పప్పు దినుసులను.. వివిధ రకాలుగా వండుతారు. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు ఎక్కువగా తీసుకునే పప్పు పెసర పప్పు. పెసరపప్పు ఆరోగ్య పరంగా సూపర్ ఫుడ్ అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అదే సమయంలో, చాలా మంది ఉదయాన్నే మొలకెత్తిన పెసలను కూడా తీసుకుంటారు. ఎందుకంటే ఇది చాలా ఆరోగ్యకరమైనది. అయితే మొలకలను కొద్దిగా ఉడకబెట్టి మీ ఆహారంలో చేర్చుకుంటే.. ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

ఉడకబెట్టిన పెసర పప్పు లేదా మొలకలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

తేలికగా జీర్ణమవుతాయి: మొలకెత్తిన పెసలను ఉడకబెట్టిన తర్వాత తింటే తినడానికి తేలికగా ఉండటమే కాకుండా త్వరగా జీర్ణం అవుతుంది. కడుపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. అదే సమయంలో దీనిని తీసుకోవడం ద్వారా గరిష్ట పోషకాలు, ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్యే ఉండదు.

గుండె ఆరోగ్యంగా ఉంటుంది: ఉదయాన్నే ఉడకబెట్టిన మొలకెత్తిన పప్పు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచడంలో ఇది ఉపయోగపడుతుంది. దీన్ని రోజూ తీసుకుంటే గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు దరిచేరవు.

శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: ఉదయాన్నే ఉడకబెట్టిన మొలకెత్తిన వెన్నెలను తినడం ద్వారా మీరు రోజంతా మంచి అనుభూతి చెందుతారు. శరీరంలో శక్తి పెరుగుతుంది. ఉదయాన్నే పని చేసేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మరోవైపు, మీరు వర్కౌట్‌కు ముందు పెసర పప్పును తీసుకుంటే.. శరీరం బలహీనంగా అనిపించదు.

# క్యారెట్ తొక్కలను పడేస్తున్నారా.. వాటి ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలిపెట్టరు



కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో సహాయం చేస్తుందన్న విషయం మనకు తెలిసిందే. ఇందులో ఉండే విటమిన్లు, పోషకాలు శరీరానికి అద్భుత ప్రయోజనాలు అందిస్తాయి. చాలా మంది క్యారెట్ తినేటప్పుడు పొట్టు తీసేస్తుంటారు. అయితే ఇలా చేయడం ఏ మాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే క్యారెట్ పీల్ లో అధికంగా పోషక పదార్థాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందులో విటమిన్ సి, బీ3 ఉంటాయి. క్యారెట్ పీల్ తో ఇతర వంటకాలనూ తయారు చేసుకోవచ్చు. క్యారెట్ తొక్కలను ఉప్పు నీటిలో మరిగించి, ఆ నీటితో సూప్‌లు, కూరలు చేసుకోవడానికి ఉపయోగించవచ్చు. తద్వారా ఇందులో ఉండే పోషక పదార్థాలన్నీ శరీరానికి అందుతాయి. పీల్ లో అధిక ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగించి ఆకలి తగ్గించి, బరువు పెరగకుండా సహాయపడుతుంది. క్యారెట్ పీల్ తో చిప్స్ తయారు చేసుకోవచ్చు. నూనెలో వేయించడం లేదా ఎండలో ఆరబెట్టడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

బేక్ చేయడానికి లేదా ఆరబెట్టడానికి, వేయించడానికి ముందు రుచి కోసం మూలికలు, మసాలా దినుసులను యాడ్ చేసుకోవచ్చు. క్యారెట్ తొక్కలకు తులసి, పైన్ గింజలు, ఆలివ్ కలిపి పేస్ట్ లాగా తయారు చేసుకోవచ్చు. వాల్‌నట్, పిస్తాతో పాటు క్యారెట్ తొక్కలను చేర్చడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను జోడించవచ్చు. అంతే కాకుండా ఆరబెట్టిన క్యారెట్ తొక్కలను పొడి చేసుకుని, వాటిని కూరల్లో వేసుకోవచ్చు.

ఆరోగ్యంగా ఉంటే రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. చలి కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ఈ కాలంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాల్లో క్యారెట్ కూడా ఒకటి. నిజానికి క్యారెట్ వల్ల చాలా రకాల ప్రయోజనాలను పొందవచ్చు. కంటి ఆరోగ్యంతో పాటు ఒంట్లోని కొవ్వును కరిగించడానికి క్యారెట్ ఉపయోగపడుతుంది. యాక్టీవ్‌గా ఉండేలా చేస్తుంది. అలాగే ఇందులో పోషక విలువలు సమృద్ధిగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సమస్యలను నివారిస్తాయి. హై బీపీ తో బాధపడే వాళ్లకు కూడా క్యారెట్ బాగా ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ కూడా బాగుంటుంది. ఇమ్యూనిటీని పెంచడానికి కూడా క్యారెట్ బాగా హెల్ప్ చేస్తుంది. క్యారెట్‌లో వుండే విటమిన్స్ జుట్టు పొడిబారకుండా ఉంచుతాయి. ఇలా క్యారెట్ వల్ల ఒకటి కాదు రెండు కాదు ఎన్నో లాభాలు ఉన్నాయి.

## సంస్కృత భాషోద్యమం
# రండి మన దేవ భాషను నేర్చుకుందాం

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సంస్కృత భారతి , కేంద్రీయ మానవ వనరుల మంత్రిత్వ శాఖ , సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం సుజ్ఞాన్ మెడికల్ అకాడమీ, ఆశీలమెట్ట సంస్థ లో ఉచిత సంస్కృత శిక్షణ శిబిరం నిర్వహించ బడును.

రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించ వలసిన ఫోన్ నంబరు: ..8250267670

సంస్కృత భాష శిక్షణా కార్యక్రమం.ప్రచారం కొరకు ఆశక్తి గల శ్రేయాభిలాషులు కావలెను

మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో 10 సంవత్సరాలు వయస్సు దాటిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులు.

వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే శిక్షణ తరగతులు జరుగును కేంద్రప్రభుత్వ సర్టిఫికేట్ పొందగలరు

వివరాల కొరకు సుజ్ఞాన మెడికల్ అకాడమీ ఆశీలమెట్ట సంస్థ లో సంప్రదించగలరు

9290123946 ఈ కార్యక్రమానికి సహకరించ దల్చిన సహృదయులు తమ తమ ఇంటి వద్ద నుండి మీ బందువులు, మిత్రుల కు వాట్సాప్ మీడియా ద్వారా తెలియజేయగలరు.

సంస్కృత భాష శిక్షకులు సుబ్రజీత్‌ని 8250267670, 8013021535..ఈ ఫోన్ నంబరులో సంప్రదించగలరు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-13-2022

పని పేరు మరియు ప్రదేశం: రెండరింగ్ డాటా ఎంట్రీ ఆపరేషన్ సర్వీసెస్ DYD, సింహాచలం నార్త్, విశాఖపట్నం, విజయనగరం, దామన్‌జోడి, కోరాపుట్, జగదల్‌పూర్ & బచేలి వద్ద ఏర్పాటు వాకీ టాకీ సెట్లు & ఫాగ్ సేఫ్ డివైజ్‌లు క్రూ లాబీలు DYD, సింహాచలం నార్త్, విశాఖపట్నం, కోరాపుట్ & రాయగడ వద్ద జారీ చేయుట మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్లను CTLC ఆఫీసు, విశాఖపట్నం వద్ద నియమించుటను రెండు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

టెండరు విలువ: ₹1,90,52,525.50, బయానా: ₹2,45,300/-, టెండరు ఫారం ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 2 (రెండు) సంవత్సరములు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 15.11.2022న 1600 గంటలకు.

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP), విశాఖపట్నం

PR-646/N/22-23



**దక్షిణ మధ్య రైల్వే**

టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన

ఈ-టెండరు నెం. : బి/ఎస్‌జి/జిఎస్/1&2/ 2022-23, తేది : 27-10-2022 (ireps.gov.in ద్వారా)

PUB/0941

చీఫ్ ప్రాజెక్టు మేనేజర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు ఇంజనీరింగ్‌లో ప్రొక్యూర్‌మెంట్ మరియు కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో బహిరంగ టెండరు, సింగిల్ స్టేజ్ టూ ప్యాకెట్ విధానంలో ఈ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం. : 1. టెండరు నెం.: బి/ఎస్‌జి/జిఎస్/1/2023, తేది: 27-10-2022 పని వివరణ : దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్ యందలి పూళ్ల- కొవ్వూరు సెక్షన్‌లో కాంప్రెహెన్సివ్ సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టం ఏర్పాటు చేయుట. టెండరు విలువ (రూ.): 67,27,53,576.39. ధరావత్తు: (రూ.): 33,63,800/- పూర్తి చేయుకాలము: 660 రోజులు. టెండరు డాక్యుమెంట్ వెల (రూ): లేదు, మూసివేయు తేదీ మరియు సమయం: 05.01.2023 గం. 15:00లు.

వ.నెం. : 2. టెండరు నెం.: బి/ఎస్‌జి/జిఎస్/2/2023, తేది: 27-10-2022 పని వివరణ : దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్ యందలి కొవ్వూరు- సామర్లకోట సెక్షన్‌లో కాంప్రెహెన్సివ్ సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టం ఏర్పాటు చేయుట. టెండరు విలువ (రూ.): 78,57,40,476.81. ధరావత్తు: (రూ.): 39,28,800/- పూర్తి చేయుకాలము: 720 రోజులు. టెండరు డాక్యుమెంట్ వెల (రూ): లేదు, మూసివేయు తేదీ మరియు సమయం: 05.01.2023 గం. 15:00లు.

1. బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరముల కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in. దర్శించండి.
2. బిడ్ సెక్యూరిటీ నిమిత్తం చెల్లించు సొమ్ము నెట్ బ్యాంకింగ్/ఈ-పేమెంట్ గేట్ వే సౌకర్యము ఐఆర్ఈపీఎస్‌లో కల్పించబడిన ద్వారా ఆన్‌లైన్‌లో గాని లేదా బిడ్ డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా బ్యాంక్ గ్యారేంటీ గాని ఇవ్వవలెను.
3. టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్ ద్వారా బిడ్డింగ్ సమయంలో అనగా 05.01.2023 15:00 గంటల వరకు సమర్పించవచ్చును.
4. ఈ టెండరుకు సంబంధించి నిర్వహించబడు తేదీ అనగా టెండరు సమర్పించు/బిడ్ కాలపరిమితి వరకు ఏవైనా సవరణలు కలవేమో (ఆన్‌లైన్ ద్వారా జారీ చేయబడినవి మాత్రమే) తెలుసుకొనుట కొరకు వెబ్‌సైట్ గమనిస్తూ ఉండవలెను.

చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, విజయవాడ

A1260

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.




నాగుల చవితి పర్వదినం సందర్భంగా శనివారం పుట్ట వద్ద పూజలు చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత దంపతులు. **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

# సమస్యలపై ఆందోళన చేస్తే గృహనిర్బంధాలా?



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో ఋషికొండలో అక్రమ నిర్మాణాలు దస్పల్ల భూములు బాగోతం పేదల భూములు, దళితుల భూములు,ఆక్రమణలు తదితర అంశాలపై ఈరోజు వైసీపీ అనుసరిస్తున్న భూ అక్రమాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఆందోళనలకు పిలుచ్చిన సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులు చేత ముందస్తుగా గృహనిర్బంధాలు అక్రమ అరెస్టులు చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇళ్లల్లో పోలీసులు భయభ్రాంతులను కలిగించే విధంగా పోలీసులు చర్యలు ఎమర్జెన్సీ రోజులు తలపిస్తున్నాయని రాష్ట్ర వాణిజ్య శాఖ అధికార ప్రతినిధి సురే సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరి రమణబాబు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి 30 సంవత్సరాలు నేనే ముఖ్యమంత్రి గా ఉంటానని బీకరాలు పలుకుతూ ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఉద్యమాల్ని ఎందుకు పోలీసులు తో అణచివేస్తున్నారని ప్రశ్నించారు. శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసులు జగన్ రెడ్డి పర్యటనల్లో డేరాల కట్టడానికి సభలో ఉన్న ప్రజలు వెళ్లిపోకుండా అడ్డగించడానికిషాపులు మూయించడానికి పాఠశాలకు సెలవులు ప్రకటించడం వాహనాలను ప్రజలను తరలించడానికి సహకరించడం గతంలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జగన్ రెడ్డి ఆంధ్ర పోలీసులపై నమ్మకం లేదని బహిరంగ ప్రకటన చేసిన వ్యక్తికి ఈరోజు పోలీసులు ఊడిగం చేయడం బాధాకరంగా ఉందని టిఎన్టియుసి పార్లమెంటు ఉపాధ్యక్షులు దొడ్డి జగదీశ్వరరావు అన్నారు. విశాఖపట్నం అందాల సిటీ ఋషికొండను స్వార్థ రాజకీయాల కోసం అందాలను పాడుచేసి విఘాత కలిగిస్తున్నారని బీసీ సెల్ అధికార ప్రతినిధి అండిబోయిన శేషు ఆగ్రహం వెలబుచ్చారు.పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ఋషికొండపై నిర్మాణాలు తప్పా అని ప్రశ్నిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యేలు అమరావతికి జై అనడం వితండవాదం చేస్తున్నారని ఋషికొండలో గతంలో ఉన్న నిర్మాణాల కంటే అనుమతి ఇచ్చిన బిల్డింగుల కంటే అంతకంటే ఎక్కువ ఋషికొండను బోడి గుండుగా ఎందుకు మార్చుతున్నారని వాణిజ్యవి బాగా అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు ప్రశ్నించారు . అక్కడ లభ్యమైన గ్రావెల్ రాయిని అమ్ముకున్నారని ఋషికొండ పరిసర ప్రాంతాల్ని తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించడానికి ఎందుకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకుంటూ పోలీసులు చేత గృహ నిర్బంధంలో అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారు. మీలో నిజాయితీ లేదు కాబట్టి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి కాబట్టి హైకోర్టు అనుమతి ఇచ్చిన అడ్వకేట్లను కూడా అడ్డుకున్న వైనం ప్రజలందరికీ తెలిసిందేనని మంత్రి అమర్నాథ్ కు జిల్లా అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని పరిశ్రమల అభివృద్ధి చేయవలసిన మంత్రి విశాఖ జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని మూతపడేలా చేశారని అమర్ మాటలు చూస్తుంటే కోటలో దాటుతున్నాయని అమలు చూస్తుంటే గడప కూడా దాటడం లేదని ముందు తన నియోజకవర్గంలో ఉన్న సమస్యల కోసం ఓట్లు వేసిన ప్రజలకు జవాబిదారుగా ఉండాలే తప్ప బటన్ నొక్కి కార్యక్రమాలు తప్ప అనకాపల్లి నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఏదైనా అభివృద్ధి కార్యక్రమం ఉందా అని సతీష్ రమణబాబు మల్లేశ్వరరావు జగదీష్ శేషు ప్రశ్నించారు.

## శ్రీ షిరిడి సాయిబాబకి ప్రత్యేక పూజలు

రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఎదురుగా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ షిరిడి సాయికి ప్రీతికరమైన గురువారం సందర్భంగా మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా వారికి పంచామృత అభిషేకములు ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించారు బాబా వారి ఆలయ సన్నిధానంలో మాల ధారణ చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి శేషగిరిరావు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు మధ్యాహ్నం ప్రత్యేకంగా నారాయణ సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధి శేషగిరిరావు తెలిపారు అయ్యప్ప స్వామి భక్తులందరూ ఆలయానికి విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

## టీటీడీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నవంబర్ 14వ తేదీన శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా విశాఖపట్నం ఆర్కేబీచ్ వద్ద కార్తీక దీపోత్సవం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పేలా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు ఈరోజు ఎంవిపి కాలనీ టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని దీపోత్సవం వివరాలను వెల్లడించారు విశాఖవాసులు ఆధ్యాత్మిక సంస్థలు ధార్మిక సంస్థలు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహాన్ని పొంది పై ఆధ్యాత్మిక ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో కార్తీక దీపోత్సవం కమిటీ ప్రతినిధులు గ్రంధి రాజేష్ పైడా కృష్ణ ప్రసాద్ హిమాన్షు ప్రసాద్ కంకటాల మల్లిక్ విశాఖ నగరానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మార్గాల్లో ఈపీఎఫ్‌వో పెన్షన్‌దారులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) పెన్షన్‌దారులు సమర్పించే జీవన్ ప్రమాణ్ పత్ర్ లేదా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు ఏడాది పాటు చెల్లుబాటవుతాయని.. ఏ నెల నాటికి ఏడాది పూర్తవుతుందో ఆ నెలలో పెన్షన్‌దారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ మనోజ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు మార్గాల్లో సర్టిఫికెట్లు సమర్పించవచ్చని.. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఇంటి వద్దే లైఫ్ సర్టిఫికెట్ సేవల సదుపాయాన్ని పొందొచ్చని తెలిపారు. అదే విధంగా తమకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా బ్యాంకులో కూడా లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చన్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ, భీమవరం, ఏలూరులో గల భవిష్యనిధి కార్యాలయాల్లో కూడా సర్టిఫికెట్లు సమర్పించవచ్చని వివరించారు. జీవన్ ప్రమాణ్ పత్ర్ యాప్‌ను కూడా ఉపయోగించి తమ ఫోన్ ద్వారా కూడా సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చని తెలిపారు. ఈ యాప్‌ను ఉపయోగించే పద్ధతిని https://jeevanpramaan.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని మనోజ్‌కుమార్ పేర్కొన్నారు.

## నవంబర్ 1,2,3 తేదీలలో ఏకలవ్య పిజిటి, టీజిటి ఉపాధ్యాయ ఎంపికకు డెమో



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలల్లో అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిందని, నవంబర్ ఒకటి, రెండు, మూడు తేదీలలో డెమో నిర్వహించి పోస్టులను భర్తీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం 366 మంది అభ్యర్థులు డెమో కు అర్హత సాధించారని, వీరందరికీ నవంబర్ ఒకటి, రెండు, మూడు తేదీలలో స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఎ.పి రెసిడెన్షియల్ పాటశాలలో డెమో నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ ఒకటిన పిజిటి అన్ని కేటగిరీలతో పాటు టిజిటి తెలుగు, ఆంగ్లం, రెండవ తేదీన టిజిటి ఆంగ్లం, లెక్కలు, సైన్సు, సోషల్ విభాగాలకు డెమో నిర్వహిస్తామని, ఇంకనూ మిగిలి ఉన్నవారికి మూడవ తేదీన కూడా డెమో నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు. అర్హులైన అభ్యర్థులందరికీ ఫోన్ ద్వారా సమాచారం చేరవేయడం జరుగుతోందన్నారు. డెమో కు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను itdapaderu.ap.gov.in మరియు aptribes.ap.gov.in అనే వెబ్ సైట్ లో కూడా పొందుపరిచామని, అర్హత సాధించినవారు ఆయా తేదీలలో డెమో కు హాజరు కావాలని కలెక్టర్ కోరారు.


**వి-శాఖ సమాచారమ్**
**చదవండి చదివించండి**
**సెల్: 9393949345**


# చక్కెర ఎగుమతిపై మరో ఏడాదిపాటు నిషేదం పొడిగింపు



**ముంబై:** చక్కెర ఎగుమతిపై నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఏడాదిపాటు పొడిగించింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో నిత్యావసరాల ధరలు నానాటికి పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చక్కెర ధరలను నియంత్రించడంలో భాగంగా ఈ ఏడాది జూన్ 1 నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు వరకు ఎగుమతులపై నిషేధం విధించింది. మరో రెండు రోజుల్లో ఈ గడువు ముగుస్తుండటంతో ఆంక్షలను మరో ఏడాదిపాటు పొడిగించింది. 2023 అక్టోబర్ వరకు నిషేధం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో దేశంలో చక్కెర ధరలను నియంత్రించవచ్చని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.కాగా, ఈ ఏడాది దేశంలో చెరకు ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో 8 మిలియన్ టన్నుల చక్కెరను ఎగుమతి చేయవచ్చని ప్రభుత్వం, వ్యాపార వర్గాలు ఈ నెల మొదటివారంలో వెల్లడించాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా చక్కెర ఎగుమతిపై ఉన్న నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది.ప్రపంచంలో చక్కెర ఎగుమతి చేస్తున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉన్నది. గతకొన్నేండ్లుగా ప్రతి సంవత్సరం దేశం నుంచి చక్కెర ఎగుమతులు పెరుగుతూ వస్తున్నాయి. 2018-19లో 38 లక్షల టన్నులుగా ఉన్న ఎగుమతులు.. 2019-2020 నాటికి అది 59.60 లక్షల టన్నులకు చేరింది. ఇక 2020-21 ఆర్థిక సంవత్సరంలో 70 లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేసింది. ఇండోనేషియా, మలేషియా, దుబాయ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌తోపాటు ఆఫ్రికన్ దేశాలకు భారత్ చక్కెరను ఎగుమతి చేస్తున్నది.

# భక్తులను విశేషంగా అలరించిన గొల్లప్రోలు భజన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నాగుల చవితి పర్వదినం సందర్భంగా స్థానిక దిబ్బ వీధి శ్రీ నాగేంద్ర స్వామి ఆలయం వద్ద నాగుల చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన గొల్లప్రోలు శ్రీ విగ్నేశ్వర బాల భక్త ఆంజనేయ భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా కట్టుకున్నాయి. భజన కార్యక్రమంలో ఏడుపదులు పైబడిన వీ ర్ల నాగరాజు ఉత్సాహంగా దుర్గాదేవిని స్తుతిస్తూ ఆలపించిన గీతాలు భక్తి సాగరంలో భక్తులను ముంచెత్తాయి. భజన కార్యక్రమంలో సతీష్ హార్మోనియం నాని సతీష్ డోలక్ సహకారం అందించారు. ఈ భజనకు ప్రత్యేక ఆకర్షణ డోలక్ వాయిద్యకారుల మధ్య పోటాపోటీ.ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. వాయిద్య కారులు అలుపెరగకుండా సాగించిన డోలక్ వాయిద్య పోటీలో ఎవరు నెగ్గుతారా అనే విషయమే భక్తులలో ఉత్కంఠ త కలిగించింది. ఈ వాయిద్య కారుల పోటీ ఉత్సవానికి హైలైట్ గా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించి కళాకారులను అభినందించారు. వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య భజన బృందాన్ని సత్కరించారు. ఆలయ చైర్మన్ కాండ్రేగుల పోతురాజు, మద్దాల జగది, ఎల్లపు గోవిందా ఎల్లపు సత్యనారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ఇండస్ట్రియల్ పార్కుకు భూమి పూజ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆదివారం ఉదయం .10:30 గంటలకు అనకాపల్లి రూరల్ మండలం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించనున్నారు. అనంతరం రేబాక గ్రామ పంచాయతీలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ వారి స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించ బడుతుంది. కార్యక్రమాన్ని విజయవంత చేయాల్సిందిగా అధికారులు ప్రజలను కోరారు

## శ్రీ శ్రీ స్వరూపానంద సరస్వతి స్వామి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పేడాడ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి కి జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ పుట్టినరోజు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై స్వామివారి జన్మదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజు తో పాటు వైఎస్ఆర్సిపి నాయకురాలు, పేడాడ రమణి కుమారి లు పాల్గొని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతరం స్వామివారు పేడాడ రమణి కుమారి కి ఆశీస్సులు అందజేశారు.

# విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూ పా నదేంద్ర సరస్వతి మహాస్వామి పుట్టినరోజు వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ లో, ప్రముఖ సంఘ సేవకులు, ద్రోణం రాజు. శ్రీ వాత్సవ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్లు ...బిపిన్ జైన్, అప్పలకొండమ్మ, కందుల. నాగరాజు, 35 వ వార్డు కార్పొరేటర్ వి ల్లూరి భాస్కర రావు, Ex. కార్పొరేటర్లు.. కొప్పుల. వెంకట్రావు, జగ్గుపల్లి. అప్పలరాజు, ప్రముఖ సంఘ సేవకులు పెంటపల్లి. సత్యనారాయణ, చిరంజీవి, గంగాధర్, లండ సుధాకర్, లింగం శ్రీను, ద్రోణం రాజు. శ్రీనివాస్, అభిమానులు, మరియు వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు ముడసర్లోవ పార్కులో శనివారం నాగుల చవితి పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . శివారు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని నాగేంద్రుడు కరుణించాలని పూజలు చేశారు. ప్రతి కుటుంబం జరుపుకునే నాగులచవితి ఇంటి వద్ద పితృ దేవతలకు పూజలు చేసి తదుపరి ప్రకృతి సిద్ధంగా వెలసియున్న పుట్ట వద్ద కు తమ కుటుంబంతో వెళ్లి పు ట్ట పరిశుభ్రత చేసి పండ్లు , సిమ్మిడి ,దీప ధూప నైవేద్యాలతో నాగేంద్రునికి గుడ్లు , పాలు పు ట్ట లో పోసి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు . ముడసర్లోవ పార్కును అందంగా తీర్చిదిద్దడంతో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



విజయనగరం: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి, వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో శనివారం జరిగింది. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు, వచ్చిన దరఖాస్తులు, పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాల కల్పన, మహిళా పారిశ్రామక వాడ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించేందుకు వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖలు కూడా కృషి చేయాలన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ శాఖలు తమ పరిధిలోని ఔత్సాహికులను గుర్తించి, వారికి పరిశ్రమలస్థాపనపై అవగాహన కల్పించాలని సూచించారు. పిఎంఇజిపి పథకం క్రింద పరిశ్రమల స్థాపనకు 300 పైగా ధరఖాస్తులు రాగా, కేవలం 63 మాత్రమే గ్రౌండింగ్ చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. వచ్చినవాటన్నిటికీ అనుమతులు, రుణాలను త్వరగా మంజూరు చేసి, పరిశ్రమలను స్థాపించేవిధంగా కృషి చేయాలని సూచించారు. కొత్తవలస పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం చేయాలన్నారు.

జిల్లాలో రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వ్యవసాయాధారిత పరిశ్రమల స్థాపనపై దృష్టి పెట్టాలని సూచించారు. మొక్కజొన్న, జీడి, మామిడి, ఆయిల్ పామ్, వేరుశనగ ప్రాసెసింగ్ పరిశ్రమలను, నూనె తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. భీమిలి సమీపంలో కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, తాండ్ర తయారీదారులకు కూడా ఉపయోగం ఉంటుందన్నారు. ఇసుక కొరత రాకుండా, రాక్ శాండ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనలో డిఆర్‌డిఏ, మెప్మా కీలక పాత్ర పోషించాలని కోరారు. మైనారిటీలకు మంజూరైన ఎండియు వాహనాన్ని మూడు రోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని, మైనారిటీ శాఖను జెసి ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ మేనేజర్ పాపారావు, డిడి నాగేశ్వర్రావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, వ్యవసాయశాఖ జెడి తారకరామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి, గ్రౌండ్ వాటర్ డిడి దుర్గాప్రసాద్, కాలుష్య నియంత్రణశాఖ ఇఇ సుదర్శన్, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగేంద్ర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణ ప్రజలకు శనివారం నాగుల చవితి పర్వదిన సందర్భంగా నాగేంద్ర స్వామికి భక్తి ప్రపత్తులతో పూజలు చేసి చల్లగా కాపాడమని వేకువ జాము నుండి పట్టణంలో దెబ్బ వీధిలోనున్న శ్రీ నాగేంద్ర స్వామి ఆలయానికి, ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో శ్రీ నాగ దుర్గమ్మ ఆలయానికి భక్తులు వారిని తీరారు. స్థానిక పూల్ బాగ్, రింగ్ రోడ్ లో ఉన్న వ్యవసాయ భూములు లో ఉన్న పుట్టల వద్దకు కుటుంబ సమేతంగా వెళ్లి కొలువుల వద్ద పాలు చిమిలి పోసి నాగేంద్రునికి పూజలు చేశారు. స్థానిక రింగ్ రోడ్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న నాగ దుర్గమ్మజాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి దంపతులు, పట్టణ సీఐ దాడి మోహన్ రావు కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి సన్నిధిలో ఉన్న పుట్టలో పాలు, గుడ్లు వేసి ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రీ నాగ దుర్గమ్మ గుడి ఆవరణలో పట్టణ ప్రజలందరూపాలు వేసి అమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట్నీ వీధిలో శ్రీ మరిడిబాంబ అమ్మవారి ఆలయం ఆవరణలో నాగల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి, 84వ వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ కుటుంబ సభ్యులు, ఆలయ చైర్మన్ ఆప్పికొండ రవిశంకర్ కుటుంబ సభ్యులు పుట్టలో పాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండపం అమ్మవారి ఆలయ ఆవరణలో ఉన్న ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల పోతురాజు, మద్దాల జగది పెంటకోట శ్రీను, కాండ్రేగుల రాముడు, దాడి పరదేశి నాయుడు, కొణతాల శ్రీను, విల్లూరి శ్రీను మద్దాల బుజ్జి, కాండ్రేగుల కూర్మారావు, బెల్లం మార్కెట్ సంఘాలు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ మహోత్సవాలు సందర్భంగా క్రికెట్ పోటీలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంత దోహదం చేస్తాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు శనివారం ఆమె రాధాకృష్ణ పాలు పెరుగు ఉత్సవ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో జిల్లా యాదవ సంఘం యువత అధ్యక్షులు పల్లా దుర్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆర్కే బీచ్ గోకుల్ పార్క్ వద్ద ఉన్న రాధాకృష్ణ మందిరంలో నవంబర్ 7వ తేదీన రాధాకృష్ణ పాలు పెరుగు మహోత్సవ కార్యక్రమం జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎంతోమంది భక్తులు వస్తారని వారికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించామని త్రాగునీరు విద్యుత్తు పారిశుద్ధ్యం మొదలైనవి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం యువత క్రీడల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పండుగ మహోత్సవాలలో అందరినీ ఒకే తాటిపైకి తీసుకు వచ్చే కార్యక్రమాల్లో ఈ క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని అందరినీ కుల మతాల అతీతంగా ఏకం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓమ్మి సన్యాసిరావు, మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు, ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, అక్రమాని వెంకట్రావు, డీసీఎం చైర్మన్ పల్లా చిన్న తల్లి, జిల్లా యాదవ సంఘ నాయకులు బోట్ట వెంకటరమణ, పీతల గోవింద్, మువ్వల సురేష్, మొల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ జర్నలిజం అంటే ఏమిటి ?

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ప్రస్తుత సమాజంలో జర్నలిజానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది.సమాజంలో జరుగుతున్న విషయాలపై సందేశాలు ఇవ్వాలన్న దానిలో ఉన్న లోపాన్ని ఎత్తిచూపాలన్న ఒక వ్యవస్థ అన్నది ఎప్పుడు అవసరం ఉంటుంది. ఆ వ్యవస్థ నిర్వహించే ప్రక్రియలోని సత్యం దాగి ఉందా లేదా అన్న విషయాన్ని స్పష్టంగా అందించగల భూతద్దమే జర్నలిజం అని చెప్పుకోవచ్చు.

కానీ నేటి సమాజంలో వాస్తవాల్ని అన్వేషించడం అందించడం అంటే మన చేతుల్ని నేరుగా తీసుకెళ్లి కాగుతున్న నూనెలో ఉంచినట్లే అని చెప్పవచ్చు. నేడు సత్యం కోసం వెతకడం కాదు దానికోసం ఎంత ప్రయత్నించినా దొరకడం లేదు.ఇవన్నీ సర్వసాధారణం అనే సమాజం ముసకేసి నిద్రపోవడం దౌర్భాగ్యమైన స్థితి, అధికారం,రాజకీయం అనే రెండు చక్రాలుఈ వ్యవస్థ మొత్తాన్ని నడిపిస్తున్నాయి అని చెప్పవచ్చు. అధికారమనే వ్యవస్థ అసత్యానికి మంచంలా పనిచేస్తుంటే రాజకీయమనే వ్యవస్థ దానికి దుప్పట్లాగా పనిచేస్తుందని చెప్పొచ్చు. వీటి వీటి మధ్య సమాజం తన వాస్తవ స్థితిని కోల్పోయి నిర్జీవమైన స్థితిలో ఉన్నాము అనే భావనలోకి వెళ్ళిపోయింది ఇది ఎవరు నమ్మిన నమ్మకపోయినా వాస్తవం.జరిగింది ఏంటి అన్న విషయం వ్యక్తి యొక్క అంతరాత్మ వాస్తవాన్ని చెబుతూనే ఉంటుంది.

జర్నలిజం ద్వారా ప్రజలకు అందించే సమాచారం నేడు వాస్తవాలను కంటికి కనిపిస్తున్నట్లు చూపిస్తుందా అనే సందేహం ఆ సమాచారాన్ని అందిస్తున్న వారికి సైతం సంస్థలకు సైతం అనుమానం ఉందంటే మీరే అర్థం చేసుకోవచ్చు? ఇక్కడ జర్నలిజాన్ని అవమానించాలనో లేకపోతే వేలెత్తి చూపాలన ఉద్దేశం అయితే ఏమీ లేదు. జర్నలిజం ఎక్కడో తన వాస్తవ స్వరూపాన్ని తన శక్తిని కూలిపోయిందనే చెప్పవచ్చు.అది భయం అనే స్థితిలోక లేకపోతే మనకే ఎందుకు అనే పరిస్థితుల్లో సంస్థలను కొనసాగించాలి అనే భ్రమలో కొట్టుమిట్టాడుతుంది. ఒక వ్యక్తి జర్నలిజం ద్వారా వాస్తవాన్ని అందించాలని అనుకున్న తన జీవితం మొత్తం కేసులు మధ్య లేక తానే కనుమరుగవుతున్నాడేమో అన్న విషయంలో, ప్రస్తుత సమాజం ఉంది.

కొందరు తమ శక్తి సామర్థ్యాలతో జర్నలిజాన్ని ఒక నల్లటి ముసుగ్గా మార్చేసారంటే వాస్తవం దేశస్థాయిలోనే కొందరు తమ శక్తితో మరొక కోణంలో చూపడం మొదలుపెట్టారు దాన్ని జర్నలిజం అనే బదులు ప్రచార డబ్బాలు అనడం మంచిది. ప్రజలకు వాస్తవాన్ని అందించినప్పుడు మాత్రమే దాని యొక్క పూర్వం మరియు భవిష్యత్తు మీద ఒక ఆలోచనకురాగలడు. అవాస్తవాన్ని వాస్తవంగా చెప్పినప్పుడు మనిషి యొక్క ఆలోచన శక్తి నశించి ఒక మర బొమ్మగా తయారవుతాడు అన్నది వాస్తవం. సమాజం ప్రస్తుతం అదే స్థితిలో ఉందంటే ఇది అందరికీ తెలిసిన నిజం కానీ ఎవరు ఒప్పుకోరు ఎందుకంటే ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో దానికి నిదర్శనంగా నిలుస్తాయి ఎన్నికలలో జరిగే అవినీతి గురించి అందరికీ తెలుసు కానీ ఇచ్చేవారు తీసుకునేవారు నిర్వహించేవారు ప్రతి ఒక్కరు కూడా ఏమీ జరగనట్టు వ్యవస్థ మొత్తం కూడా సమర్థవంతంగా నీతివంతంగా నడుస్తున్నట్టు వ్యవహరిస్తుంటారు ఇదే ఎవరికి వారిని మోసం చేసుకోవడం నిదర్శనం ఇలాంటి సమయంలో వాస్తవమైన జర్నలిజం ఉన్నది బయటపడటం అంటే ఎడారిలో నీళ్ల కోసం వెతుకులాటవంటిది.

ఇలాంటి సందర్భంలోనే వ్యక్తులే తామే స్వయంగా తమ బాధ్యతగా ప్రత్యామ్నాయ జర్నలిజం ద్వారా కొన్ని వాస్తవాలన్నది ప్రజలకి అందించడం వల్ల కనీసం ఎంతో కొంత మేలు జరుగుతున్నదన్నది వాస్తవం సోషల్ మీడియా ద్వారా వ్యవస్థలో అధికారుల్ని రాజకీయ నాయకులు భయపడి వాస్తవాలు ప్రత్యన్నమయ వ్యవస్థ ద్వారా బయటికిరాములతో చచ్చినట్లు ప్రజలకు వాస్తవాలను తెలుపవలసిన పరిస్థితులు అయితే వస్తున్నాయి దీని ద్వారా అయినా వందకు వంద శాతం న్యాయం జరగకపోయినా వాస్తవాలైతే బయటకు రావడం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఎన్నో సంఘటనలు ఇటువంటి చూడవచ్చు కానీ వీటిని కూడా తప్పుడుగా చూపించే స్థాయికి ప్రస్తుత వ్యవస్థ అయితే ఉంది ఎందుకంటే వాటిని కూడా నిర్ధారించవలసింది వ్యక్తులకే ఈ దౌర్భాగ్య పరిస్థితి అయితే ఏర్పడింది.

ప్రత్యన్నమయ జర్నలిజం ద్వారా ఎంతోమంది ముసుగును తొలగించి వారి వాస్తవ రూపాన్ని ఒకొక్కసారిబట్టబయలు చేస్తుంది.వారు తెర వెనక చేస్తున్న విషయాలను సమాజంలోనికి తీసుకొచ్చి వారి ఏంటి అన్న విషయాన్ని అందరికీ తెలియజేస్తూ ఉన్నాయి. వీటిలోని ఎక్కువగా బాధితులు గాని లేకపోతే ప్రజలు గాని ప్రధానమైన పాత్రను పోషిస్తూ ఉంటారు.వీటి గురించి ఉదాహరించాలంటే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి కానీ ఇప్పటికే మేము అందించిన సమాచారాన్ని మీ స్పర్శకు ఎన్నో సంఘటనలు గుర్తుకు వస్తుంటాయి ఎందుకంటే ప్రతిరోజు నిత్యం మనము సోషల్ మీడియా ద్వారా ఈ పరిస్థితుల్ని చూడగలుగుతున్నాం. అత్యుత్తమ పదవుల్ని అనుభవించి గొప్ప స్థితిలో ఉన్న వారిని కూడా వారి యొక్క రంగులను స్పష్టంగా ప్రజలకు అందించిన ప్రత్యామ్నాయ జర్నలిజం అని అనవచ్చు చెప్పొచ్చు. ప్రధానంగా ఇప్పుడు వాడుతున్న సెల్ ఫోన్లు ఒక ఆయుధం లాగా వీళ్ళకి ఉపయోగపడుతున్నాయి. లేకపోతే మరుగున పడకపోయినా ఎన్నో విషయాలు ప్రజలకు తెలిసే అవకాశం లేదు. నేడు జర్నలిజం వ్యవస్థను ప్రత్యన్నమై జర్నలిజం నేరుగా ముక్కు సూటుగా ప్రశ్నిస్తుంది. కోర్టులు కూడా దీనికి అండగా నుంచున్నాయి ఒక వ్యక్తి తన యొక్క భావాలను వ్యక్తపరచుకోవడానికి లేకపోతే వాస్తవస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలియజేయడానికి హక్కును కలిగి ఉన్నారన్న విషయం స్పష్టం చేయడం జరిగింది.


జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, (మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం- 530003
వేదిక : ప్రహ్లాదపురం, ఆర్టీసీ డిపో ఎదురుగా
సింహాచలం రోడ్డు, విశాఖపట్నం



తేది: 6-11-2022 (ఆదివారం)
సమయం: ఉదయం 11.00 గం.ల నుండి
మధ్యాహ్నం గం. 3.00 వరకు
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై
బెంగుళూరు, పూణె వంటి ప్రముఖ
నగరాలలో పని చేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
9393949345, 8074541283
98492 76884 (వంగూరి గణేష్: విశాఖపట్నం)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.